RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

కమ్యూనిజానికి అంతం లేదు..

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా 2

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:73 | ఎడిటర్. బూర్ల. వెంకన్న | సోమవారం,జూన్30,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## జూరాల గేట్లు ఎత్తివేత



**గద్వాల, తెలంగాణ పత్రిక** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టుకు వరద పోటు పెరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకూ ప్రాజెక్టులోకి 1.50 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చిందని అధికారులు వెల్లడించారు. దీంతో అప్రమత్తమైన జూరాల ప్రాజెక్టు అధికారులు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం స్పిల్‌వే ద్వారా 1,16,424 క్యూసెక్కులు, పవర్ హౌస్ ద్వారా 25,785 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇతర డిమాండ్లను కలుపుకుని మొత్తం 1,43,656 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టు నుంచి బయటకు వెళ్తోంది. కు 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 290 క్యూసెక్కులు

➤ మిగతా 2వ పేజిలో..

## నియోజకవర్గ ఇన్ చార్జ్‌ల నియామకం



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతానికి భాగంగా, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.
మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కో వైస్ ప్రెసిడెంట్, ముగ్గురు జనరల్ సెక్రటరీలను నియమించే విధంగా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో, ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గానికి కే.రఘువీర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమితుడయ్యారు.
కరీంనగర్ నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే),
జహీరాబాద్ బండి రమేష్,
పెద్దపల్లి గాలి అనిల్ కుమార్,
నిజామాబాద్ బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ),
మెదక్ ఆలం ఖాన్,
మల్కాజ్‌గిరి భసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ),
భోనగిరి కోమటిరెడ్డి వినయ్ రెడ్డి,
వరంగల్ చిట్ల సత్యనారాయణ,

➤ మిగతా 2వ పేజిలో..

## డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు



**హైదరాబాద్ తెలంగాణ పత్రిక**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 33 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతులు ఇచ్చింది. వీరందరినీ అదనపు కలెక్టర్లుగా నియమిస్తూ రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు.తెలంగాణ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఈ పదోన్నతులు మంజూరయ్యాయి. ఈ నియమావళి ప్రకారం అర్హత కలిగిన అధికారులకు ఉన్నత హోదా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అధికారిక ఉత్తర్వులో దీనిని స్పష్టంగా పేర్కొన్నారు. పదోన్నతులు పొందిన అధికారులకు రూ.96,890ల నుంచి రూ.1,58,380ల వరకు వేతన బాంధవ్యాలు వర్తిస్తాయని రెవెన్యూ శాఖ తెలిపింది. ఇది వారి జీవిత ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ నిర్ణయం పట్ల డిప్యూటీ కలెక్టర్ల సంఘం ఆనందం వ్యక్తం చేసింది. తమకు అర్హమైన గుర్తింపు ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీకి మరోమారు బెదిరింపు

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక**
తెలంగాణ లో రాజకీయ నేతలపై మావోయిస్టుల బెదిరింపుల కల్లోలం మళ్లీ పెరుగుతోంది. ముఖ్యంగా భాజపా ఎంపీ రఘునందన్‌రావు తాజాగా తాను ప్రాణహానికి గురయ్యే ప్రమాదముందంటూ చేసిన ఆరోపణలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటికే రెండు సార్లు బెదిరింపులు ఎదుర్కొన్న ఆయన, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలోనే మళ్లీ మావోయిస్టుల తరపున ఫోన్ కాల్స్ రావడం ఆగంతకులు స్పష్టంగా చెప్పిన విషయాల్లో, ఛత్తీస్ గఢ్ లో 'ఆపరేషన్ కగార్' ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తాము ఏపీ మావోయిస్టు కమిటీకి చెందిన వారిమని, తమ ఆదేశాల మేరకు ఐదు ప్రత్యేక బృందాలు ఇప్పటికే హైదరాబాద్‌లో రంగంలోకి దిగాయని వారు చెప్పినట్టు సమాచారం.
ఆగంతకులు రెండు వేర్వేరు ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ చేశారు. "మా టీమ్‌లు నగరంలోనే ఉన్నాయి. మరికాసేపట్లోనే నిన్ను చంపేస్తాం. దమ్ముంటే నిన్ను



నువ్వు కాపాడుకో" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పోలీసులు తమ ఫోన్లను ట్రేస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నా తమ ఆచూకీ దొరకదని, ఎందుకంటే తాము ఇంటర్నెట్ కాల్స్ ఉపయోగిస్తున్నామని ఆ వ్యక్తులు స్పష్టం చేశారు. ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు తేల్చిచెప్పినట్లు తెలిసింది. రఘునందన్‌రావుకు ఇలాంటి బెదిరింపులు

➤ మిగతా 2వ పేజిలో..

## చార్‌ధామ్ యాత్ర తాత్కలికంగా నిలిపివేత

**న్యూఢిల్లీ తెలంగాణ పత్రిక**
దేవభూమి ఉత్తరాఖండ్ గత కొన్ని రోజులుగా ప్రకృతి పరాబవానికి నిలయంగా మారుతోంది. ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేఘవర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నదులు ఉప్పొంగిపోతూ, కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ చార్‌ధామ్ యాత్ర ను తాత్కాలికంగా నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం, భక్తుల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని చార్‌ధామ్ యాత్రను 24 గంటలపాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మీడియాకు తెలిపారు. యాత్రికులు పెద్ద సంఖ్యలో రాష్ట్రంలో ప్రవేశించిన నేపథ్యంలో, పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. హరిద్వార్, రుషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్‌నగర్ వంటి కీలక ప్రాంతాల్లో యాత్రికులను సురక్షిత ప్రాంతాల్లో ఆపివేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరిస్థితులు చక్కబడే వరకు యాత్రికులు ఎక్కడివారు అక్కడే ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో వర్షాలతో పలు ప్రధాన రహదారులు మూతపడ్డాయి. చమోలీ జిల్లాలోని నందప్రయాగ్ భానర్పానీ వద్ద కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ జాతీయ రహదారిని మూసివేసినట్లు జిల్లా పోలీసులు ప్రకటించారు. యాత్రికులు, స్థానికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ భరోసా ఇచ్చారు.

## విస్తారంగా వర్షాలు

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక**
నైరుతి రుతుపవనాల విస్తరణతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తారమైన వర్షపాతం కొనసాగుతోంది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ప్రకారం, ఈ వర్షాలు జూలై 1వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉంది. అల్పపీడనం క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, దాని ప్రభావం మాత్రం పూర్తిగా తగ్గలేదని వాతావరణ నిపుణులు వెల్లడించారు.తెలంగాణలో,వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, జూన్ 29న పలుచోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురవవచ్చు. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు.
జూన్ 30వ తేదీన కూడా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ హనుమకొండ, జనగామ, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడా

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ పసుపు రైతుల కల నెరవేరింది

**కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా**

**నిజామాబాద్ తెలంగాణ పత్రిక**
తెలంగాణ పసుపు రైతులు నాలుగు దశాబ్దాలుగా కంటున్న కలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిజం చేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆదివారం నాడు నిజామాబాద్ పర్యటనలో భాగంగా ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతుల అభ్యున్నతికి, పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. నిజామాబాద్ పసుపుకు ప్రపంచ మార్కెట్లో గొప్ప పేరుందని, దాని ప్రాధాన్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. పసుపు కేవలం ఒక పంట కాదని, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ క్యాన్సర్ గుణాలున్న ఒక దివ్య ఔషధమని ఆయన కొనియాడారు. "2030 సంవత్సరం నాటికి ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) విలువైన పసుపు



ఉత్పత్తులను భారతదేశం నుంచి ఎగుమతి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ బోర్డు ద్వారా రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ అందిస్తామని, తద్వారా దిగుబడి, నాణ్యత పెంచేందుకు తోడ్పడతామని అమిత్ షా వివరించారు.
"పసుపు పంటకు నిజామాబాద్ ఒక రాజధాని లాంటిది. అలాంటి

➤ మిగతా 2వ పేజిలో..

## భద్రాద్రి మిల్లెట్లపై ప్రధాని ప్రశంస

**న్యూఢిల్లీ**
దేశ అభివృద్ధిలో సామాజిక మార్పు ఎంత ముఖ్యమో, గ్రామీణ మహిళల శ్రమ, ఆవిష్కరణలు ఎంత విలువైనవో మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 123వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో హైలైట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం ప్రాంతానికి చెందిన ఆదివాసి మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' ప్రస్తుతం దేశాన్ని దాటి లండన్ వరకు ఎగుమతి అవుతుండటం గర్వకారణమని ఆయన తెలిపారు. భద్రాచలం మహిళల మిల్లెట్ మిషన్ మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా




ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. మండలంలోని మహిళలు కేవలం ఆహార పదార్థాల తయారీతో పరిమితం కాకుండా, సామాజిక అవసరాలను గుర్తించి, మూడు నెలల్లో

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడిగా దత్తాత్రేయుడు

**హైదరాబాద్**
తెలంగాణ ప్రభుత్వంలో కీలక బాధ్యతకు నోరి దత్తాత్రేయుడు నియమితులయ్యారు. క్యాన్సర్ చికిత్సా రంగంలో విశేష అనుభవం కలిగిన ప్రముఖ వైద్య నిపుణుడైన ఆయనను రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడిగా నియమించింది. ఆయన నియామకం ద్వారా రాష్ట్రంలో క్యాన్సర్ నియంత్రణ, చికిత్సా రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసింది.
నోరి దత్తాత్రేయుడు రాష్ట్రంలో క్యాన్సర్ నివారణ, నిర్ధారణ, చికిత్స, పునరావాసం తదితర అంశాల్లో ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు. ప్రత్యేకంగా, అన్ని వర్గాల ప్రజలకు సులువుగా, తక్కువ వ్యయంతో క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి వచ్చేలా



మార్గదర్శకాలు రూపొందించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకునేందుకు ఆయన కీలకంగా వ్యవహరించనున్నారు.
నోరి దత్తాత్రేయుడు ఏ కాలవ్యవధికి ఈ పదవిలో కొనసాగనున్నారన్నది, ఆయనకు ఎలాంటి పారితోషికం లభించనున్నదన్న విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జీవో జారీ చేయనుంది. ఇప్పటికే ఆయన వైద్య సేవలకు అంతర్జాతీయ గుర్తింపు ఉండటం, అమెరికాలో క్యాన్సర్ చికిత్సలో చేసిన సేవలు ఆయన్ను ఈ బాధ్యతకు అర్హుడిగా నిలిపాయి. ఆయన మార్గదర్శకంతో రాష్ట్ర క్యాన్సర్ కేర్ రంగం మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంది.

# కమ్యూనిజానికి అంతం లేదు.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**






**కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇల్లందు పట్టణ కేంద్రం లో 24 వ వార్డు కమ్యూనిటీ హాల్ నందు కామ్రేడ్ ఏపూరి బ్రహ్మం మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన సిపిఐ పట్టణ 18వ మహాసభలో,ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,పాల్గొని మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఆనాటి నుండి నేటి వరకు ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీకి కమ్యూనిజానికి అంతం లేదని, బూర్జువ పార్టీల తో విసుకు చెందిన ప్రజలు నేడు కమ్యూనిస్టు పార్టీలవైపు వేల మంది తరలి వస్తున్నారని వారికి నాయకత్వం వహించి సరైన మార్గంలో మనం నడిపిస్తే కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని, సమాజంలో ప్రజల వైపు నిలబడి ప్రశ్నించే నాయకులను తయారు చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ క్యాడర్ను ముందుగానే సిద్ధం చేసుకుని ఎన్నికల సంగ్రామంలో ప్రజల వంతు నిలబడి మాట్లాడేందుకు మన నాయకుల్ని మనం గెలిపించుకోవాలని, ఈ ఇల్లందు ప్రాంతంలో క్రియాశీలక రాజకీయాల వైపు అడుగులు వేయాలని ప్రజా సమస్యలే ఎజెండాగా మార్చుకొని నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, విద్యార్థి, యువజన నాయకత్వాలను పెంచుకోవాలని, వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మళ్లీ పూర్వ వైభవం పోసుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వందేళ్ళ వేడుకల్లో భాగంగా ఈ ప్రాంతంలో కూడా ఓ మంచి కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిరియాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, అసిస్టెంట్ సెక్రటరీ దాసరి రాజారాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు,మాజీ కౌన్సిలర్ రవీందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సదానందం,సహాయ కార్యదర్శి బొల్లి కొమరయ్య, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి కనక తార, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్, శాఖ కార్యదర్శులు, హమాలి సంఘం కార్మికులు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కాటా వర్కర్, సివిల్ వర్కర్స్,ఆటో వర్కర్స్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్, విద్యార్థి, యువజన, సంఘం నాయకులు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొర్రెడు వాగులో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ల కరెంటు షాక్ తగిలి మా కుమారుడు మరణించాడు.

**మాకు న్యాయం చేయండి. మృతుడు మేడి.**

**సోమశేఖర్ తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ కి మొర**



**కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్,కి గత నెల ఈతకు వెళ్లి కరెంటు షాక్ తగిలి చనిపోయిన మేడి.సోమశేఖర్ తల్లిదండ్రులు అయినా మేడి.హరి మరియు తల్లి మేడి. ప్రశాంతి తమకు న్యాయం చేయమని కలెక్టర్,కి మొర పెట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే గత నెల మే 29 కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలం లోని అశోక్ నగర్ వద్ద గల ముర్రేడు వాగులో గత నెల మే 19 వ తారీఖున ఈతకు వెళ్లిన కుర్రాలలో తమ కుమారుడు మేడి. సోమశేఖర్ అదే వాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చడం వలన విద్యుత్ మోటార్ల షార్ట్ సర్క్యూట్ వలన కరెంట్ షాక్ తగిలి నా కుమారుడు మరణించినాడు. అని న్యూ గొల్లగూడెం, లక్ష్మీదేవి పల్లి మండలం నివాసి అయిన మేడి.సోమశేఖర్ తండ్రి అయిన మేడి. హరి



తెలియజేసినాడు. కానీ లక్ష్మీదేవి పల్లి పోలీస్ వారు సరియైన విచారణ జరపకుండా కుమారునికి ఈత వచ్చినప్పటికీ ఈత రాక నీళ్ల మింగి చనిపోయాడని ధ్రువీకరించి తమకు అన్యాయం చేశారని ఎవరైతే వాగులో విద్యుత్ మోటార్లు అమర్చారు వారిపై కేసు నమోదు చేయకుండా వదిలేశారని కావున కేసు రి ఎంక్వయిరీ జరిపి తమ కుమారుడి మరణానికి కారణమైన వాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చినటువంటి వారు ఎవరైతే ఉన్నారో వారిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, కేసు సరియైన దర్యాప్తు చేయకుండా నిర్లక్ష్యం వహించినటువంటి లక్ష్మీదేవి పల్లి పోలీస్ వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని కలెక్టర్ గ ,కి విన్నవించడం జరిగింది.

# నియోజకవర్గ ఇన్ చార్జ్‌ల నియామకం

**మొదటిపేజీ తరువాయి..**
మహబూబాబాద్ పోట్ల నాగేశ్వర్ రావు,
ఖమ్మం శ్రావణ్ కుమార్ రెడ్డి,
చేవెళ్ల భీంరెడ్డి రామ్మోహన్,
మహబూబ్‌నగర్ ఎం. వేణు గౌడ్,
సికింద్రాబాద్ హనుమండ్ల జాన్సీరెడ్డి
హైదరాబాద్ చిన్నపాటల సంగమేశ్వర్
నాగర్ కర్నూల్ కొండేటి మల్లయ్య
నల్గొండ సమిద్ధ శ్రీనివాస్
ఈ నియామకాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో కొత్తగా నియమితులైన ఈ నాయకులు కీలక పాత్ర పోషించనున్నారు.

## జూరాల గేట్లు ఎత్తివేత

**మొదటిపేజీ తరువాయి..** విడుదల చేశారు.) జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.300 మీటర్లు వద్ద ఉంది. మొత్తం నీటినిల్వ 7.279 టీఎంసీలు కాగా, ఇందులో 3.572 టీఎంసీలు జీవ నీటిగా (లైవ్ స్టోరేజ్) ఉంది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను కఠినంగా కొనసాగిస్తున్నారు. ప్రాజెక్టు దిగువన నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఎంపీకి మరోమారు బెదిరింపు

**మొదటిపేజీ తరువాయి..** రావడం ఇది రెండోసారి. గత జూన్ 23న తొలిసారిగా ఆయనకు బెదిరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలోనే ఆయన రాష్ట్ర డీజీపీతో పాటు మెదక్, సంగారెడ్డి ఎస్పీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచి, ఎస్కార్ట్ వాహనంతో పాటు అదనపు సిబ్బందిని కేటాయించింది. అయినప్పటికీ బెదిరింపులు ఆగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రెండు రోజుల క్రితమే కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న రఘునందన్‌రావు, ప్రస్తుతం ఆసుపత్రిలోనే కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజా బెదిరింపులు రావడంతో ఆయన ఆసుపత్రి నుంచే మరోమారు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. రఘునందన్‌రావు బీజేపీ తరఫున రాష్ట్రంలో తీవ్ర విమర్శలు చేసే నేతగా పేరుపొందారు. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థ, కౌంటర్ ఎన్‌కౌంటర్లు, భద్రతా బలగాల తరఫున గట్టి పదజాలంతో మాట్లాడే ఆయనపై టార్గెట్ చేయడం వెనుక రాజకీయ ప్రేరణ ఉందా? లేదా ఇది కేవలం కేంద్ర మావోయిస్టుల వ్యూహంలో భాగమా? అన్నదానిపై భద్రతా శాఖలు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

## తెలంగాణ పసుపు రైతుల కల నెరవేరింది

**మొదటిపేజీ తరువాయి..** చోట నా చేతుల మీదుగా పసుపు బోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని అమిత్ షా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణకు పసుపు బోర్డును సాధించడం కోసం బీజేపీ ఎంపీలు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. వారి పోరాట ఫలితంగానే బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా, దానికి చైర్మన్‌గా తెలంగాణకు చెందిన వ్యక్తినే నియమించామని ఆయన తెలిపారు. నిజామాబాద్ పసుపుకు ప్రపంచ మార్కెట్లో గొప్ప పేరుందని, దాని ప్రాధాన్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంత పసుపును దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయంగానూ విస్తృత పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. పసుపు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, వారికి మెరుగైన మద్దతు ధర లభించేలా చూడటంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పునరుద్ఘాటించారు. తద్వారా పసుపు సాగును మరింత లాభదాయకంగా మార్చవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పసుపు: కేవలం పంట కాదు, ఒక దివ్య ఔషధం
అమిత్ షా పసుపు ప్రాముఖ్యతను కేవలం వాణిజ్య పంటగా కాకుండా, ఔషధ గుణాలున్న ఒక దివ్య ఔషధంగా అభివర్ణించారు. పసుపులో ఉన్న యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ క్యాన్సర్ గుణాలు దానిని మానవ ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా మారుస్తాయని ఆయన ప్రస్తావించారు. ఆయుర్వేదంలోనూ, ఆధునిక వైద్య పరిశోధనల్లోనూ పసుపు ప్రాధాన్యత నానాటికీ పెరుగుతోందని ఆయన వివరించారు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, పసుపు ఉత్పత్తుల ఎగుమతులను గణనీయంగా పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. 2030 నాటికి 1 బిలియన్ డాలర్ల విలువైన పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలనే లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని రకాల ప్రోత్సాహకాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇది పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుందని ఆయన నొక్కి చెప్పారు. పసుపు ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.
రైతులకు ఆధునిక శిక్షణ, జియో ట్యాగింగ్, సహకార సంఘాల ద్వారా ప్రయోజనం
ఈ కొత్తగా ప్రారంభించిన జాతీయ పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని అమిత్ షా వివరించారు. ఆధునిక సాగు పద్ధతులు, మెరుగైన వంగడాలు, తెగుళ్ల నివారణ వంటి అంశాలపై రైతులకు శిక్షణ అందిస్తామని తెలిపారు. దీనివల్ల దిగుబడి, నాణ్యత పెరిగి రైతులు అధిక లాభాలు గడించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ పసుపునకు ప్రత్యేక గుర్తింపు కోసం ఇప్పటికే జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించామని వెల్లడించారు. ఇది నిజామాబాద్ పసుపుకు అంతర్జాతీయంగా ఒక బ్రాండ్‌ను సృష్టించి, దాని మార్కెట్ విలువను పెంచుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా, భారత్ కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులు ఆర్థికంగా మరింత ప్రయోజనం పొందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సహకార సంఘాలు రైతులకు రుణ సౌకర్యాలు, మార్కెటింగ్ మద్దతు అందించి వారిని బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీలు ధర్మపురి అర్వింద్, డాక్టర్ కె. లక్ష్మణ్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ కేతిరెడ్డి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టం తెలంగాణ పసుపు రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని అందరూ ఆకాంక్షించారు.

## విస్తారంగా వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..**
వర్షాలు కురవొచ్చు.జూలై 1వ తేదీన, మరింత విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.. జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశముంది ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,



ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశముంది.

# భద్రాద్రి మిల్లెట్లపై ప్రధాని ప్రశంస

**మొదటిపేజీ తరువాయి..** 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు. మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ స్పష్టంగా తెలిపారు. గతంలో 2015 నాటికి సామాజిక రక్షణ పథకాల పరిధిలో ఉన్నవారు కేవలం 25 కోట్లు మాత్రమే. భారత జనాభాలో 64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని మోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని గుర్తుచేశారు.
శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ- నిర్ధరించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు. చాలా కాలం తర్వాత తిరిగి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న ప్రధాని మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ వంటి వారిని మనం స్మరించుకోవాలనీ అది రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు.

## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డిసిపి సురేష్ కుమార్ ఐపిఎస్



**కోదాడ : జూన్ 29 ( తెలంగాణ పత్రిక )**
సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామ వాసి కొల్లు సురేష్ కుమార్ ఐపీఎస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్కృష్ట సేవా పథకాన్ని ప్రకటించింది 2025 కు గాను తెలంగాణ డిజిపి జితేందర్ ఉత్తర్వులో పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని డీజీపీ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వీటిని అందిస్తారు. సురేష్ కు సేవా పథకం కు ఎంపిక కావడం, తమ కళాశాల పూర్వ విద్యార్థి అవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఈవీరెడ్డి విద్యాసంస్థల చైర్మన్ సేకు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ గింజల రమణారెడ్డి లు సురేష్ కు అభినందనలు తెలిపారు. ఇంకా ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, అధ్యాపకులు ఎస్.ఓ కుమార్,కేపీవీవి కుమార్ , జి ఎల్ ఎన్ రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.

## దేవాలయాలు కుల సంఘాల కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణారెడ్డి



**కామారెడ్డి టౌన్ ,జూన్ 29,( తెలంగాణ పత్రిక)**
కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలో శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదివారం కుల సంఘాల దేవాలయాల ప్రారంభోత్సవ పర్యటన కార్యక్రమంలో పాల్గొన్నారు
బిక్నూర్ గ్రామంలో కురుమ బీరప్ప గుడి, హరిజనవాడ మాతమ్మ ఆలయం, గంగపుత్ర సంఘం,రజక మడి ఎల్లయ్య, పద్మశాలి సంఘం, శ్రీకృష్ణ గొల్ల,పోకనాటి రెడ్డి,నాయి బ్రాహ్మణ,కుమ్మరి సంఘం,వడ్ల కమ్మరి కాళికాదేవి, మేదరి,నీలకంఠ, శ్రీ సిద్ధ రామేశ్వర మున్నూరు కాపు, బాల్యాల
సిద్ధి రామేశ్వర నగర్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ గుర్జకుంట గ్రామంలో రెడ్డి సంఘం ర్యాగట్లపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కుల సంఘాలకు సభ్యులు మరియు బిజెపి మండలాధ్యక్షులు ఉప్పరి రమేష్ బిజెపి జిల్లా మండలస్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఎస్సై రమాకాంత్ కు ఆత్మీయ సత్కారం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల రమాకాంత్ ని మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఎస్సైని కలిసిన వారిలో డాక్టర్ సత్యనారాయణ,విగ్నేష్ గౌడ్ దేవేందర్ యాదవ్, మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ చారి, చంద్రం యాదవ్, పుల్యా నాయక్, దండవేణి రాజు, నాయకపు నరేష్, రాజేష్, నరేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, జూన్ 29(తెలంగాణ పత్రిక)**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పీటలపై పాల్గొన్న దంపతులు నూకల సాయి మహేష్ సుచరిత వారలు పాల్గొన్నారు.

## ఆత్మ బలిధన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**బోయినిపల్లి జూన్ 29 (తెలంగాణ పత్రిక) :**
రాజన్న సిరిసిల్ల బోయినిపల్లి మండలంలో డా . శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆత్మ బలిధన్ దివస్ సందర్భంగా తడగొండ లో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు ఒకే దేశం, ఒకే జెండా, ఒకే ఎజెండా, ఒకే ఎన్నిక ఉండాలని, 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. డా . శ్యామా ప్రసాద్ ముఖార్జీ కళలను సాకారం చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను కొనసాగించడం జరుగుతుంది అని అన్నారు . కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు, తరువాత కాశ్మీర్ లో మన జాతీయ జెండా ఎగురావేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రెండ్ల మహేందర్, గోగురి దామోదర్ రెడ్డి,పోసు సత్యనారాయణ,గ్రామ ప్రజలు దూస లక్ష్మీనారాయణ, శీలం శ్రీనివాస్ రెడ్డి,కమ్మరి నరేష్,మ్యాన జలందర్, మంచాల నరేష్,దయ్యల కొమురయ్య,గుడి నిఖిల్ రెడ్డి,డా. మల్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉచిత ఉపకరణాల దరఖాస్తు గడువు జులై 5 వరకు పెంపు

**దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు, వ్యాపార వాహనాలు,**

**వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్,వీల్ చైర్లు**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 29**
రాష్ట్రంలో దివ్యాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాల కోసం దరఖాస్తు దాఖలు చేసుకునేందుకు గడువు జులై 5 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి డా బోనగిరి నరేష్ తెలిపారు.దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు,వ్యాపార వాహనాలు,వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్,వీల్‌చైర్లు తదితర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు వరకు దరఖాస్తు గడువు పెంచామని, అర్హులైనవారు టీజీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## నిబంధన విరుద్ధంగా మెడికల్ షాపులు



**తల్లాడ,(తెలంగాణ పత్రిక)జూన్29**
మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి అర్థమయ్యే విధంగా చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కచ్చితంగా ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి. కానీ తల్లాడ మండలంలో మెడికల్ షాపులు, కిరాణ దుకాణాల మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా. ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు మెడికల్ షాపు పెట్టి.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు గుప్పుమని వినిపిస్తున్నాయి. లైసెన్స్ ఒకరిది నిర్వహణ మరొకరిది మండలంలోని మందుల షాపులు బినామీ వ్యక్తులే చలామణి అవుతున్నారు మెడికల్ పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులలో నడుపుతూ ప్రజల ప్రాణాలతో చలామణి అవుతున్నారు డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ షాప్ నిర్వాహకులతో ఒప్పందాలు కుదుర్చుకొని నిబంధనలను తుంగలో తొక్కి మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారు కాస్మోటిక్ యాక్ట్ ప్రకారం ప్రతి మెడికల్ షాప్ రిజిస్టర్ ఫార్మసిస్ట్ ఉండాలి. ఏదో ఒక మెడికల్ ఫార్మసీ కోర్స్ చేసిన వారు మాత్రమే షాపులు నిర్వహించాలి జనరిక్,నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు పర్సంటేజ్ మాట్లాడుకుని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి దీనిపై డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి మెడికల్ హాల్లో ఫార్మసిచేసిన వ్యక్తులు మాత్రమే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు

## జాతీయ పసుపు బోర్డ్ ప్రధాన కార్యాలయం ప్రారంబొత్సవానికి బయలుదేరిన బీజేపీ యువ నాయకులు




**సారంగాపూర్ మండల్ జూన్ 29(తెలంగాణ దినపత్రిక) :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్షా విచ్చేసి పసుపు రైతుల 40 సంవత్సరాల కలను సాకారం చేసే దిశగా జాతీయ పసుపు బోర్డ్ ప్రధాన కార్యాలయం ప్రారంభించి తదానంతరం రైతుల మహా సమ్మేళనంలో కేంద్ర హొం శాఖ మంత్రి , కేంద్ర మంత్రులు ప్రసింగించున్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండలం పసుపు రైతులు, బిజెపి యువ నాయకులు సభకు తరలి వెళ్లారు .

# దేవాలయ భూములను పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్

**కొడిమ్యాల, జూన్ 29. తెలంగాణ పత్రిక.**
కొడిమ్యాల మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ భూములను కొంత మంది రైతులు ఆక్రమించారన్న సమాచారంతో ఆలయ భూములను అసిస్టెంట్ కమీషనర్ శనివారం పరిశీలించారు.దేవాలయ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఎన్.సుప్రియ హెచ్చరించారు. దేవాలయం పక్కన గల భూములను ఆక్రమించిన పలువురి రైతులను పిలిపించి ఆలయ భూముల్లో సేద్యం చేస్తే ఇబ్బందులపాలవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల ఆదేశాలు బేఖాతరు చేసి ఆలయ భూములను ఆక్రమించుకొని సాగు చేస్తే వేసిన పంటలను నష్టపోతారన్నారు.ఆక్రమణ దారులు దేవాలయ భూముల్లో తొలగించిన హద్దురాళ్ళను సహాయక కమీషనర్ సమక్షంలో ఆలయ అధికారులు తిరిగి ఏర్పాటు చేశారు.అంతకు



ముందు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకున్నారు.వన మహొత్సవం కార్యక్రమంలో బాగంగా నర్సింహస్వామి గుట్టపైన గల పార్కింగ్ స్థలంలో మొక్కలు నాటారు.ఈ పరిశీలనలో దేవాదాయ దర్మాదాయ శాఖ డీవిజన్ పరిశీలకుడు రాజమౌళి,ఈవో వెంకన్న,గ్రామ మాజీ సర్పంచ్ మల్లేశం, ప్రముఖులు రమాపతిరావు, ఆలయ అర్చకులు శ్రీనివాసా చార్యులు, రజినీకాంతాచార్యులు,మనోజ్ఞుమారాచార్యులు.జూనియర్ సహాయకుల కమలాకర్,రవి,సిబ్బంది మహేష్,రమేష్ గ్రామస్తులు ఉన్నారు.గత ఆరు నెలల క్రితం ఆలయ భూముల



ఆక్రమణపై నల్లగొండ ఆలయ అధికారులు పోలీస్ ఉన్నత అధికారులకు పిర్యాదు చేశారు.ఆక్రమణ భూముల పరిశీలనలో ఉన్నత అదికారుల ఆదేశాలతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మీడియా మీద గుండాయిజం ఏమిటి..

**మీడియా రంగం స్వేచ్ఛను హరించిన గత పాలకులు**

**ఫోర్త్ ఎస్టేట్ పై దాడి చేయడం హేయమైన చర్య**

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 29**

**(తెలంగాణ పత్రిక):**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ విషయంలో వార్తలు ప్రచురిస్తున్నారనే అక్కసుతోనే బీఆర్ఎస్ శ్రేణులు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించడాన్ని మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన జయశంకర్



భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రచురించే వార్త కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యంలో స్పందించే తీరు ఇది కాదని, తమపై వచ్చిన ఆరోపణలను మీడియా ముఖంగా ఖండించడం..లేదంటే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ఉంటుంది..కానీ మందబలం, డబ్బు బలంను పోగేసుకొని ఫోర్త్ ఎస్టేట్ పై దాడికి పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉండి మీడియా స్వేచ్ఛను పూర్తిగా హరించివేశారని, ఇప్పుడు ఉన్న వార్తలను ప్రచురిస్తుంటే గుండాయిజం చేయడమే కాకుండా దాడులు చేయడం సరికాదన్నారు. మీడియా రంగం స్వేచ్ఛను హరించిన గత పాలకులు..ఫోర్త్ ఎస్టేట్ పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అధికారుల నిర్లక్ష్యంతో రైతన్నకు కష్టాలు

**రామాద్రిచెరువుకు షేట్టర్ నిర్మించండి**

**రైతు గంట శ్రీనివాస్**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని అప్పర్ మానేరు నుండి నీరు పెద్ద కాలువ ద్వారా రామచెరువు చేరుకొని నిండిన తరువాత సింగ సముద్రం లకు పోతయు కానీ షట్టర్ లేక దాదాపు 5 సంవత్సరాలు అదులో నుండి నీళ్లు కూడా బయటకు రావడం లేదు ఉన్న పాత షట్టర్ లో రాళ్లు నిండిపోయాయి ఇట్టి విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు ఎన్ని సార్లు చేప్పిన పట్టిచుకోవడం లేదు, చెరువు నిండిన నీళు పైనుండి పొంగి అ నీళ్లు కిదికి రావడం వచ్చిన నీళ్ల వల్ల పొలం లకు నష్టం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పంధిచి నీళ్లు బయటకు వచ్చే విధంగా, షట్టర్ బాగు చేయించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు

## కీర్తిశేషులు ఏ కే విశ్వనాథరెడ్డి 39 వర్ధంతి





**భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూన్ 29, (తెలంగాణ పత్రిక)**
ఆదివారం రోజున ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, సంఘ ఆవరణలో సంఘ వ్యవస్థాక అధ్యక్షులు కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి 39వ వర్ధంతి కార్యక్రమము సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో సంఘ సీనియర్ సభ్యులైన కటకం లక్ష్మీనారాయణ తండ్రి: గోపయ్య, గ్రా: మల్లారం మరియు శ్రీ మాడిశెట్టి తారా బాయి, భర్త: భూమయ్య, గ్రా: కొత్తపల్లి గారలు పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు, ఆ తరువాత సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ప్రవీణ్ రెడ్డి గారు కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరుట గూర్చి రెండు నిమిషములు మౌనం పాటించినారు. ఈ కార్యక్రమములో సంఘము జనరల్ మేనేజర్ శ్రీ మారుపాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, గజ్జి వీరయ్య, అంబాల రాములు, ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, బొల్లంపెల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంత సభ్యులు మరియు ఉద్యోగులు పాల్గొనినారు.

## రాయికోడ్ మండల వీరశైవ లింగాయత్ సమాజ్ బృందం కు ఘనంగా సన్మానం



**తెలంగాణ పత్రిక జూన్ 29**
జహీరాబాద్ లింగయ్యత్ సమాజ్ ఆధ్వర్యంలో రాయికోడ్ మండల్ వీరశైవ లింగాయత్ సమాజ్ బృందం కు ఘనంగా సన్మానించడం జరిగింది ఆదివారం రోజు మధ్యాహ్నం జహీరాబాద్ లింగయ్యత్ సమాజ్ వారు రైకోడ్ మండలంలో నూతనంగా ఎన్నుకోబడిన లింగాయత్ సమాజ్ బృందంను ఆహ్వానించి.బసవేశ్వరుని మార్గదర్శకంలో సమాజంలో అందరూ నడవాలని కుల మత భేదము లేకుండా సమ సమాజ నిర్మాణానికి బసవేశ్వరుడు కృషి చేసినాడు. అతని మార్గంలో అందరూ నడవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైకోడ్ మండల వీర శైవ లింగాయత్ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేష్ పటేల్.. ఉపాధ్యక్షులు శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి సంగమేష్ పటేల్, యూత్ అధ్యక్షులు మెట్ల కుంట సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు సుభాష్.. యూత్ కార్యదర్శి హుల్గెర దత్తు పటేల్, ధర్మ ప్రచార కమిటీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ మీగత మండల కార్యవర్గం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఆధార్ కేంద్రం సేవలను కొనసాగించాలి

**మాజీ బిజెపి మండల అధ్యక్షుడు, ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్**




**కొడిమ్యాల:జూన్ 29 తెలంగాణ పత్రిక.**
కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రంను కొనసాగించి ప్రజలకు సేవలు అందించాలని కొడిమ్యాల మాజీ మండల బిజెపి అధ్యక్షుడు, ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు ఐన అక్కపెల్లి రవీందర్ మండల తహసీల్దార్ కి, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.గత కొన్ని రోజులుగా ఆధార్ సెంటర్ మండల ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు.ప్రజలు ఆధార్ సవరణల నిమిత్తము జగిత్యాల జిల్లా కేంద్రమునకు,మల్యాల మండల కేంద్రమునకు లేదా గంగాధర మండల కేంద్రమునకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.సాధారణ పౌరులు ఇబ్బంది పడకుండా వెంటనే కొడిమ్యాల మండల కేంద్రంలో ఆధార్ సేవలు కొనసాగించాలని అందుకు తగుచర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# కామ్రేడ్ గాజర్ల రవి సంస్కరణ సభలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తక్కళ్ల పల్లి రాజు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 28, (తెలంగాణ పత్రిక):

ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ మరియు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కీ,,శే,,గాజర్ల రవి అలి యాస్ (గణేశ్, ఉదయ్) స్వగ్రా మమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో శనివారం రోజున గాజర్ల రవి సంస్మరణ సభ లో పాల్గొనీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గాజర్ల రవి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు. వారి వెంట ఇస్సి పేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం

**-తక్షణమే రోడ్లు మరమ్మతలు చేపట్టాలి**



ఏనుకూరు,(తెలంగాణ పత్రిక) జూన్ 29

ఏన్కూర్ మండలం నుండి పల్లిపాడు గ్రామం వరకు రోడ్డు అధ్వానంగా త యారయ్యి, ప్రయాణానికి ఇబ్బం దికరంగా మారింది ఈ మార్గం నిత్యం వందల వాహనాలు ప్రయాణిస్తున్నాయి, రెండు మూడు అడుగులు లోతులో గుంతల పడి ఈ రోడ్డు ప్రయాణం నానికి నరకయాతనంగా మారింది అలాగే ఈ వర్షాల ప్రభావిత కారణంగా మరింత రోడ్లు దెబ్బతినే సూచనలు ఎక్కువ ఉన్నాయి, ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే రోడ్లు పరిశీలించి తగు మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు, ఏదైనా ఏమైనాప్పటికీ ప్రమాదం జరగకముందే ఆర్ అండ్ బి అధికారులు ఏనుకూరు నుండి అంజనాపురం గ్రామం వరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ప్రజలు వాహనదారుల కోరుతున్నారు.

# సహకార ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను.

సంగారెడ్డి జూన్ 29 (తెలంగాణ పత్రిక)



న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం.

సంగారెడ్డి జిల్లా సహకార ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హామీ ఇచ్చారు సహ కార ఉద్యోగులు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కలిసి సంగారెడ్డిలో ఆదివారం ఆయనను కలిశారు. సహకార ఉద్యోగులకు వేతన అసమానాతలు, పదోన్నతులు కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. సాగర సంఘాలలో మెరు గుపడేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జగ్గా రెడ్డి మాట్లాడుతూ సహకార ఉద్యోగులకు టీఎన్ జిఓ ఉద్యోగులకు. ప్రభుత్వం దృష్టికి వెళ్లి మీ గురించి మాట్లాడి పరస్కారాలు పరిష్కరించేలా చూస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జాబితా అలీ. ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల రాజకుమారి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రల మందుల కొరత

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్**

వాంకిడి జూన్ 28 (తెలంగాణ పత్రిక):-

మండల కేంద్రంలో లోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోజుకు వందల సంఖ్య లో ఆర్థిక స్తోమత లేని వాళ్ళు నిరు పేద ప్రజలు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో వస్తారు. కానీ ఆసుపత్రిలో మౌలిక వసతులు అంతంత మాత్రమే ఉన్నాయి. ఆసుపత్రిలో వైద్యులు ఏవైనా మందులు రోగి కాగితం మీద రాసి ఇస్తే ,అన్ని రకాల మాత్రలు, మందులు ఇవ్వకుండా కొన్నె ఇస్తున్నారు..మిగతావి కావాలంటే బయట మెడికల్ దుకాణాల నుంచి తెచ్చు కోవాల్సి వస్తుందని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు , రోగుల బందువులు ఆరోపించారు...ఆసుపత్రిలో సరైన వైద్యం అందడం లేదని, అన్ని రకాల మాత్రలు, మందులు అందుబాటులో లేవని,వైద్యులు, నర్సులు ఆసుపత్రికి సమయానికి రావడం లేదు అని ,ఆసుపత్రిలో మౌలిక వసతులు సరిగా లేవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాళ్ళు పేర్కొన్నారు...జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలకు సంబంధించిన మాత్రలను,మందులను అందుబాటులో ఉంచాలి...ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి గ్రామాలలో మలేరియా,టైఫాయిడ్ మరియు డెంగ్యు వంటి విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయి...కావున దీనికి సంబందించిన అన్ని రకాల టెస్టుల పరికరాలు సమకూర్చాలి.. ప్రస్తుత భవనం శిథిలావస్థలో ఉంది కావున కొత్తగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని త్వరగా ప్రారంభించి కొత్త భవనం లోనే మండల కేంద్రంలోని ప్రజలకు సేవలను అందించాలి . వైద్యులు,నర్సులు మరియు ఇతర సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందించాలని వైద్యాశాఖ అధికారులను దుర్గం దినకర్ గారు కోరారు...

# మండలం ఎలక్ట్రికల్ ప్లంబింగ్ నూతన కమిటీ నియామకం

కొడిమ్యాల జూన్ 29. తెలంగాణ పత్రిక.



.

కొడిమ్యాల మండలం ఎలక్ట్రికల్ ప్లంబింగ్ నూతన యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి గ్రామం నుండి టెక్నీషియన్ లు ఈరోజు ఆదివారం 29.వ తేదీన హాజరయ్యారు. వివిధ గ్రామాల సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా యూనియన్ కు సంబంధించిన అధ్యక్షులను.ఉపాధ్యక్షులను. యూనియన్ గౌరవ అధ్యక్షులను.ప్రధాన కార్యదర్శిని. కోశాధికారిణి కార్యవర్గ సభ్యులని సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు ఎండి సలావుద్దీన్.అధ్యక్షులు పీచర చరణ్ రావు.ఉపాధ్యక్షులు డి.సత్తన్న.ఉపాధ్యక్షులు బత్తుల రాజు.ప్రధాన కార్యదర్శి ఎండి.షరీఫ్.సహాయ కార్యదర్శి సాయితేజ.కోశాధికారి వి.కుమార్ కార్యవర్గ సభ్యులు వడ్లకొండ విష్ణు తిరుపతి రెడ్డి సుమన్.సభ్యులతో ఎలక్ట్రీషియన్ యూనియన్ కమిటీ నియమించుకోవడం జరిగింది.

# జూలై 1 నుంచి 5 వరకు పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సులు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 29

జూలై 1 నుంచి 5 వరకు పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం క్రింద సిరిసిల్ల జిల్లాలో వీర్నపల్లి మండలములో మద్దిమళ్ళ గర్జనపల్లి గ్రామాలు , రుద్రంగి మండలములో మానాల గ్రామాన్ని ఎంపిక చేశామని అన్నారు.గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి. యం. కిసాన్, జన ధన అకౌంట్, జాబ్ కార్డ్, కులము సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ కవరేజ్ మొదలగు అర్హులకు అందించడం జరుగుతుందని అన్నారు.జూలై 1 నుంచి 5 వరకు గిరిజన ఆవాసాలలో జరిగే పీ.ఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ అవగాహన సదస్సులను గిరిజన గ్రామాలైన వీర్నపల్లి మండలములోని మద్దిమళ్ళ తండా, సీతారామ నాయక్ తండ, జవహర్ లాల్ నాయక్ తండ, మరియు రుద్రంగి మండలములోని వీరుని తండ, అడ్డబోర్ తండా, దేగావాత్ తండా, గాయిడిగుట్ట తండ, రూప్లా నాయక్ తండా, సర్పంచ్ తండా, మానాల, బడి తండా, చింతామణి తండాలోని గిరిజన ప్రజలందరూ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి.

కోదాడ : జూన్ 29 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పశువుల సంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు ఆదివారం కోదాడ సంత జరుగుతున్న తీరు రహదారి బిల్లులు మౌలిక సదుపాయాలు పరిశీలించి వ్యాపారస్తులతో మాట్లాడుతూ సంతలో తాగునీరు పరిశుభ్రత మౌలిక సదుపాయాలు కల్పించి కొనుగోలుదారుడు అమ్మక దారులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సంతలో వ్యాపారాలు సజావుగా జరిగేందుకు పాలకవర్గం సిబ్బందితో కలిసి సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని పనిచేస్తున్నామన్నారు. సంతలో పేకాటడితే సహించేది లేదని ఎవరైనా వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లయితే తనకు సమాచార ఇవ్వాలని రైతులకు వ్యాపారస్తులకు చైర్పర్సన్ తెలిపారు.ఆంధ్ర తెలంగాణ ఇతర ప్రాంతాల నుండి సంతకు వచ్చేపోయే పశువుల వాహనాలను ఆపి కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యాపారస్తులు చైర్పర్సన్ ను చెప్పగా వ్యాపారస్తుల సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్కటిగా వారి సమస్యను పరిష్కారం చేస్తున్నామన్నారు కొనుగోలుదారుడు అమ్మక దారుడు నిర్భయంగా సంతలో నేవ్యాపారులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచనలు సహకారంతో కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల తోనే అభివృద్ధిలో కోదాడ ముందుకు దూసుకు పోతుందన్నారు.



# చిన్ననాటి మిత్రునికి అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం

పరకాల నియోజకవర్గం జూన్ 29



తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలం గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన గాధం కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా విషయం తెలుసుకున్న సామాజికవేత్త మనుగొండ వాస్తవ్యులు అల్లం బాలకిశోర్ రెడ్డి 10000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజుకుమార్.గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి. మదాసి రాంబాబు. గోనె లింగమూర్తి.మెడిద కృష్ణ. మామిండ్ల లింగమూర్తి గోనె సతీష్. గడ్డమిది బాలరాజు.గోనె రాజు. యార రమణయ్య యార మల్లారెడ్డి వడిదల శ్రీధర్ పెండ్లి లింగమూర్తి పెండ్లి కొమురెల్లి గోపతి మల్లయ్య గోనె రమేష్ గోనె జయపాల్ న్యాల రాజు గాదం మల్లేష్ దౌడు సునీల్ పిఎసిఎస్ డైరెక్టర్ దౌడు రాజేష్ వార్డు నెంబర్ తదితరులు పాల్గొన్నారు

# వెంకంపేట్ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకంపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది.సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు బొప్ప దేవయ్య అధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు బైరి ప్రభాకర్,అధ్యక్షులు మిద్దె శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎర్రం మల్లయ్య,ఉపాధ్యక్షులు జగిత్యాల పెద్ద దేవయ్య,కోశాధికారి గోక లక్ష్మిరాజం,సహయ కార్యదర్శి చొక్కి తిరుపతి రెడ్డి,కార్యవర్గ సభ్యులు జొగ శ్రీనివాస్, బండారి తిరుపతి,చింతకింది శ్యాం, జగిత్యాల చిన్న శ్రీనివాస్,చిచ్చుల కిషన్, పోనిశెట్టి అంజేనేయులు,కుల్ల విజయ్ ముఖ్య సలహాదారులుగా కల్లూరి మధు,గడ్డం భూంరెడ్డి,ఇరుకుల్ల భాస్కర్ లను ఏకగ్రీవంగా అనుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సభ్యుల సమక్షంలో కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు.ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా (అకాడీ) పండగను నిర్వహించిన ఆదివాసీ గిరిజనులు....

**వనంలో వన దేవత ప్రత్యేక పూజలు.....**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 29 :-

ఏజెన్సీలో ప్రతీయేటా ఆదివాసీ గిరి జనులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగల్లో జూన్ నేలలో (ఆశాడ మాసం)లో నిర్వహించే వన దేవత ప్రత్యేక పూజలతోపాటు అకాడీ పండుగ ప్రత్యేకమైనవి పూజలు ప్రారంభమయ్యాయి. ఈ పూజలు చేస్తేనే తమ దేవత పాడి పంటలకు రక్షణ కల్పిస్తుందని గిరిజనుల నమ్మకం. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బాదిగూడలోని ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో వనంలో వన దేవత (అకాడీ) ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. అకాడి పండుగ అనంతరం ఏత్మసూర్ దేవతకు పూజలు చేసి దండారీ ఉత్సవాలు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడాం లక్ష్మీకాంత్,దేవారి పేందూర్ బండు, తులిసిరాం, చిక్రం దేవి రావ్, పంద్రం రాజు, మాజీ సర్పంచ్ మేస్రం అమృత్ రావ్, సిడాం మదుకార్, చిక్రం తిరుపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి పాల సంఘం చైర్మన్ గా బోయిని కుమార్ ఎన్నిక



తుర్కపల్లి, జూన్ 29 (తెలంగాణ పత్రిక)

తుర్కపల్లి మండల కేంద్రంలోని పాల సంఘం చైర్మన్ గా బోయిని కుమార్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బోయిని మల్లేష్, బోయిని శ్రీహర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, రైతులకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా ముందుండి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ ముత్రాజ్పల్లి చంద్రం, బోయిని బాలయ్య, బోయిని రాములు, బోయిని కృష్ణ, బోయిని సత్తయ్య, బోయిని నరసయ్య, జివిలికపల్లి శ్రీను, అరిగే మైపాల్, సోమల కరుణాకర్, పసుల కనకరాజు, బోయిని కైలాసం, సోమల సతీష్ పాల్గొన్నారు.

# మీడియా కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం.

**టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు**

**సొడమల్ల యోహన్,ఏ బూసి. సంపత్,**



**హుజురాబాద్ జూన్ 29 (తెలంగాణ పత్రిక)**

హైదరాబాద్ కేంద్రంలో గల మహా టీవీ న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామని హుజురాబాద్ టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు యోహన్, సంపత్ లు అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం దిశగా జర్నలిస్టుల పనిచేస్తుంటే తమ రాజకీయ ప్రయోజనాల కోసం మీడియా సంస్థల కార్యాలయాలపైనా దాడి చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఏ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు చేసే అభివృద్ధి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రజాప్రతినిధులకు తెలిసే విధంగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిస్వార్ధంగా జర్నలిస్టులు పనిచేస్తుంటే సొంత ప్రయోజనాల కోసం కృషి చేస్తుంటే ఒక పార్టీకి చెందిన నాయకులు మీడియా సంస్థల పైన దాడి చేయడం మీడియా హక్కులను కాల రాయడమేనని, దాడులకు భయపడేవారు జర్నలిస్టు కాదని జర్నలిస్టుగా పనిచేసే ప్రతి ఒక్కరి లక్ష్యం నిజాలను నిర్భయంగా రాయడమైనవి అన్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృత్తం అయితే రాష్ట్రవ్యాప్తంగా టీ డబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు.

## ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి**

**జూన్ 29(తెలంగాణ పత్రిక)**

ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుం ది. భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ మధుసూదనాచారి, హుస్నాబాద్ మండలం అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగ నేడు ఆయన పదవీ విరమణ చేయనున్నారు. పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. 1998 లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన మధుసూదనాచారి నేటి వరకు సేవలు అందించారు. ఈ సందర్భంగా భార్య మమత, కుమారులు, కోడళ్ళు ప్రశాంత్, రమ్య, శ్రీకాంత్, అక్షిత, కుమార్తె, అల్లుడు, కల్పన, శేఖర్ లు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇచ్చోడ మండలంలో కోతుల హల్చల్

**స్కూలుకు వెళ్లే బాలిక పై దాడి... తృటిలో తంపిన ప్రమాదం....**

**కోతుల బెడద నుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభో....**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 29 :-**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో రోజు రోజుకు కోతుల బెడద తీవ్రమవుతుంది.. రోడ్డు పై నడిచే వారిపై దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురిచేస్తు, భీభత్సం సృష్టిస్తున్నాయి కోతులు.. తాజాగా రంజాన్ పూర కాలనీలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ బాలిక పై కోతులు దాడి చేసి గాయపర్చాయి..కోతుల దాడితో భయం భ్రంతులకు గురైన బాలిక కేకలు వేయడంతో అప్రమత్తమైన స్థానికులు కోతులను బెదరగొట్టి తరిమి వేశారు..గాయలతో అక్కడే కొంత సేపు విలవిలలాడింది బాలిక.. బాలికను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు కాలనీవాసులు.ఇక అక్కడ ఉన్న సీసీ కెమెరాలలో కోతుల దాడి దృశ్యాలు రికార్డ్ అయ్యాయి కోతులను నియంత్రించి, కోతుల బెడద నుండి తమను కాపాడాలని కోరుకుంటున్నారు కాలనీ వాసులు

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు



**తెలంగాణ పత్రిక/ కొల్చారం/**

అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎల్లాపురం నర్సింలు ఆదివారం రోజు మరణించారు విషయం తెలుసుకున్న పోతంశెట్టిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు వారి అంత్యక్రియలకు ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాటకు నిలబెట్టుకున్న తిరుపతి రెడ్డి

**చర్లపాలెం రైతులకు ఫార్మ్ రోడ్**

**పైపుల ఏర్పాటుతో సహాయం చేసిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి పాలకుర్తి,**







**తొర్రూరు(తెలంగాణ పత్రిక):**

మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన యాదవ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి. రైతులు పొలాలకు వెళ్లే దారి లేక ఇన్నాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విన్న ఆయన, తక్షణమే స్పందించి అవసరమైన ఫార్మ్ రోడ్ నిర్మాణానికి ముందుకొచ్చారు.అలాగే, వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన పైపులు కూడా ఏర్పాటు చేయించి, రైతులకు తాగునీటి అవసరాలను తీర్చారు.ఈ మేరకు శనివారం చర్లపాలెం గ్రామాన్ని తిరుపతి రెడ్డి స్వయంగా సందర్శించి, రైతులతో కలిసి దారిని పరిశీలించారు. రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ...ఏళ్ల తరబడి ఎదురుచూసిన సౌకర్యం ఇప్పుడు అందిందనీ,తిరుపతి రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని చేసిన మేలుకి సంతోషం వ్యక్తం చేస్తున్నాం అంటూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమండ్ల నరేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి, పార్టీ నాయకులు బీరెల్లి పెద్ద మహబూబ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దర్గయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బీరెల్లి మహేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్, రామ్ రెడ్డి, చిట్టి మల్ల, మహేష్, కుర్ర సుధాకర్, ధర్మారపు వెంకన్న, టైగర్ మల్లయ్య, బుచ్చిరెడ్డి సుధాకర్, సింగారపు యాకన్న,యాదవకుల సంఘ అధ్యక్షుడు గజ్జి మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు ఎద్దు మహేష్ యాదవ్, యాకన్న యాదవ్, నరసయ్య యాదవ్, ఉబ్బుడు యాకన్న యాదవ్, సైదులు, ఐలేష్, ముఖేష్, జక్కుల మహేందర్, జక్కుల యాకన్న తదితర యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించిన శ్రీ సరస్వతీ శిశు మందిరం

**25 సంవత్సరాల అనుభవాన్ని వెల్లబుచ్చిన పూర్వ విద్యార్థులు**





**హుజురాబాద్ జూన్ 29 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ 2000 -2001 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు వారి అనుభవాలని మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ నేర్పిన జ్ఞానాన్ని , జోడించుకొని మేము ఎంతో నైపుణ్యానికి పొందామని మా బ్యాచ్ లోని చాలామంది మేము అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్లో, స్థిరపడ్డామని ఇప్పటివరకు మా పాఠశాలను మర్చిపోలేక పోతున్నామని వారి అనుభవాలను వెలిబుచ్చారు. అనంతరం వారికి చదువు చెప్పిన గురువులను సత్కరిస్తూ పూల మొక్కను అందించారు.ఎల్లప్పుడూ ఈ పాఠశాలకు రుణపడి ఉంటున్నామని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్ష ,కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష, కార్యదర్శులు శ్రీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, పాకాల రవీందర్ రెడ్డి, కేతు పెల్లి మాధవరెడ్డి ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వాచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య, డింగరి రవికుమార్, దూడం సాంబయ్య ,త్రివెంగల ఆచార్యులు, ఆకినపల్లి వరప్రసాద్, శ్రీనివాస్, ఇనుకొండ దేవేందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి మరియు ఆచార్యులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అనేది ఒక వ్యక్తికి ఆశ్రయం మాత్రమే కాదు అది గౌరవం

**పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బుల వసూళ్ళకు పాల్పడితే సహించేది లేదు - యెన్నం రాజేందర్ రెడ్డి**



**నార్సింగి జూన్ 29 తెలంగాణ పత్రిక**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోడి స్వంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని,అందుకే ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతోందని అన్నారు.మండల వ్యాప్తంగా తొలి దశలో 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలుపుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇంటి నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తొలి దశలో వితంతు,పేద మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారని, ఎలాంటి అవకతవకలు జరగకుండా డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. మండలంలో కొందరు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని,నాయకులు,అధికారులు ఎవరైనా లబ్ధిదారుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బుల వసూళ్ళకు పాల్పడితే సహించేది లేదని వారించారు.ప్రభుత్వం సత్సంకల్పం తో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నడిపిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కదారి పట్టించే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తొలి దశలో ఇండ్లు మంజూరు కాని వారు అధైర్య పడవద్దని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఖచ్చితంగా ఇస్తుందని హామీ ఇచ్చారు.

## అర్హులైనపేదలకే ఇందిరమ్మ ఇండ్లు.!

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కేడం లింగమూర్తి**



**అక్కన్నపేట, జూన్ 29 (తెలంగాణ పత్రిక)**

గ్రామాల్లో మారు మూల ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఇండ్లు కట్టించి భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తోందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. అక్కన్నపేట మండలం మల్చెరువు తండా పరిధిలోని గిరిజన తండాలో లబ్ధిదారుడు గుగులోతు రవీందర్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. 600 ఫీట్లకు దాటకుండా, 400 ఫీట్లకు తగ్గకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కూడా త్వరలో మంజూరు అవుతాయన్నారు. లబ్ధిదారులకు 8 ట్రిప్పుల ఇసుక కూడా అదనంగా ఇస్తారని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన అట్టడుగు వర్గాలకు చెందిన పేదలకు ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారన్నారు. లబ్ధిదారుడు రవీందర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోరమేష్ నాయ కొమ్రా నాయక్ అనిల్ నాయక్ రాజు నాయక్ పండితులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్.కార్యకర్త మహేందర్ మృతి

**పార్టీకి తీరని లోటు.**

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్..**



**కొడిమ్యాల జూన్ 29. తెలంగాణ పత్రిక. .**

కొడిమ్యాల మండలం లోని నమిలికొం డ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్. పార్టీ కార్యకర్త చెలిమల మహేందర్ ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆదివారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ మహేం దర్ మృతదేహానికి పూలమాల వేసి అంత్యక్రియల్లో పాల్గొని తక్షణ సహాయంగా మృతుని కుటుంబీకులకు 5000 రూపాయలను దహన సంస్కారాల నిమిత్తంఅందజేశారు.పునుగోటి కృష్ణారావు 2000/- రూపాయలను మృతుని కుటుంబీకులకు అందజేశారు. వారు మాట్లాడుతూ మహేందర్ పార్టీ కొరకు నిబద్ధతగా పనిచేసిన కార్యకర్త అని మహేందర్ మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.మాజీ మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు శివ ప్రసాద్ రెడ్డి,అనిత నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్, సిసి డ్రైన్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి .





**కోదాడ : జూన్ 29 ( తెలంగాణ పత్రిక )**

కోదాడ పట్టణ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో ఎస్ డి ఎఫ్ నిధులు 6, లక్షలతో నిర్మించిన సిసి రోడ్, సిసి డ్రైన్ లను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించి, ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలోని పార్కు, డంపింగ్ యార్డ్ లను పరిశీలించి. మాట్లాడుతూ కాలనీ లోని ప్రజలతో అభివృద్ధి పనులను సమస్యలను కాలనీలో సందర్శిస్తూ ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, కారింగుల ప్రసాద్ గౌడ్, మరియు పార్టీ కార్యకర్తలు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట యువ డిగ్రీ లెక్చరర్‌కు డాక్టరేట్

**అభినందించిన 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..**

**వ్యవసాయంలో నూతన శాస్త్రీయ దిశలో డా. మొగిలిచెర్ల సురేందర్ కృషి మరువలేనిది..**





నర్సంపేట జూన్ 29 తెలంగాణ పత్రిక

నర్సంపేటకు పట్టణానికి చెందిన మొగిలిచెర్ల సాంబయ్య - లక్ష్మి దంపతుల చిన్న కుమారుడు డా" మొగిలిచర్ల సురేందర్ ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఎం జె పి టి డబ్ల్యూ ఆర్ డి సి ఆర్ ఎస్ సి లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో డిగ్రీ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ మొగిలిచెర్ల సురేందర్ ఇటీవలే ఒస్మానియా యూనివర్శిటీ, హైదరాబాద్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో వరి పంటల దిగుబడి పెంపుకోసం హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్ మరియు సమగ్ర పంట నిర్వహణ సాంకేతికతల ఆధారంగా అభివృద్ధి చేసిన ప్రిసిషన్ అగ్రికల్చర్ ఫ్రేమ్ వర్క్ ఇంటిగ్రేటెడ్ క్రాఫ్ట్ మేనేజ్మెంట్ టెక్నిక్స్ అనే అంశంపై ఆయన డాక్టరేట్‌ను పూర్తి చేశారు. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ ఉపేంద్రకుమార్ (ఎంజెసీఈటీ, హైదరాబాద్) మార్గదర్శకులుగా ఉన్నారు. డా.సురేందర్ గతంలో అఖిల భారత స్థాయిలో గేట్ పరీక్షలో ర్యాంక్ సాధించి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ లో ఎం.టెక్ పూర్తి చేశారు. విద్యా రంగంలో ప్రతిభను నిరూపించుకుంటూ పరిశోధనలో కూడా విశేష కృషి చేశారు.డాక్టర్ సురేందర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎం.టెక్ చదివే సమయంలో, అలాగే బెంగళూరు హైదరాబాద్‌లలోని ఐబీఎం ఇండియా సాఫ్ట్వేర్ ల్యాబ్ ఐ ఎస్ ఎల్ లో ఇంటర్న్షిప్ చేసే అనుభవాలే తనలో పరిశోధన పట్ల గాఢమైన ఆసక్తిని కలిగించిందని, అదే ఆసక్తి అతన్ని శాస్త్రీయ పరిశోధనల దిశగా నడిపించిందని తెలిపారు. అంతేకాక, సవాళ్లను ఎదుర్కొంటున్న వరి పంట సాగులో, లాభాలను పెంచడం ద్వారానే యువతను వ్యవసాయంలోకి ఆకర్షించవచ్చని ఆయన నమ్మకం. భవిష్యత్తులో ఆహార భద్రతను సాధించాలంటే రైతుల ఆదాయం పెరగాల్సిన అవసరం ఉంది అన్న స్పష్టతతో, ఆయన వ్యవసాయ రంగాన్నే తన పరిశోధనలో ప్రాధాన్యంగా ఎంచుకున్నారు. వారి పిహెచ్.డి పరిశోధనలో వరి పంటల దిగుబడిని మెరుగు పరిచే దిశగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ ఐ, డీప్ లెర్నింగ్ డి ఎల్, మిషన్ లెర్నింగ్ ఎం ఎల్ ఇమేజ్ ప్రాసెసింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగించారు. ఈ సాంకేతికతల ద్వారా పంటల వ్యాధుల గుర్తింపు, పోషక లోపాల గమనింపు, సరైన సమయంలో తగిన ఎరువులు మందుల సూచన, నకిలీ విత్తనాల గుర్తింపు వంటి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా 'అగ్రికల్చర్ ఫ్రేమ్ వర్క ను అభివృద్ధి చేశారు.దీనివల్ల పంట దిగుబడి, రైతు ఆదాయం రెండూ మెరుగవుతాయని ఆశిస్తున్నారు.అభివృద్ధి చేసిన ఈ ఫ్రేమ్ వర్క్‌ను డ్రోన్ టెక్నాలజీతో పాటు మొబైల్ ఫోన్ల ద్వారా సులభంగా ఉపయోగించగలిగేలా రూపొందించడం జరిగింది. దీని ద్వారా రైతులు ఖర్చు తగ్గించుకొని దిగుబడిని పెంచుకునే అవకాశాన్ని పొందగలుగుతారు. ఇది శాస్త్రీయ పరిజ్ఞానాన్ని గ్రామీణ వ్యవసాయానికి చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ పరిశోధన యువతలో పరిశోధనాపట్ల ఆసక్తిని పెంచుతుందని, గ్రామీణ వ్యవసాయాన్ని ప్రేరేపించే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడానికి ఇది ఒక ఆదర్శంగా నిలుస్తుందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. డాక్టర్ సురేందర్ కి మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన డా. సురేందర్ ఒక యువ శాస్త్రవేత్తగా ఇంత గొప్ప స్థాయికి ఎదగడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఆయన పరిశోధన రైతుల ఆదాయాన్ని పెంచే స్మార్ట్ అగ్రికల్చర్ టెక్నాలజీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఎన్జీవో ఎస్ కాలనీ వాసులు, నర్సంపేట వాసులు అభినందించారు.

# స్నేహానికన్న మిన్న లోకాన లేదురా..

**1978.79 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...**

**గురువులకు సన్మానం..**




సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జూన్ 29

స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అంటూ సదాశివపేట పట్టణంలో 1978.79 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎంజి బ్యాంక్ ఎట్ హాల్ లో విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని గోనె శంకర్. బుచ్చప్ప. రవి. గడిల సురేష్.ల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు ప్రభాకర్ బోడగామ శ్రీశైలం సార్ లను ఆహ్వానించి జ్యోతి ప్రజల కార్యక్రమం ద్వారా కార్యక్రమాన్ని ప్రారం భించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ 46 సంవత్సరాల క్రితం చదువు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎక్కడున్నా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్గనైజర్లు మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పిలవగానే వచ్చిన స్నేహితులకు వారి సతీమణులకు ఆత్మీయ సమ్మేళన శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుల్జారాం సింగ్. విష్ణువర్ధన్ రెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి. రమణ. రమేష్. వెంకటేశ్వర్లు. రాహుల్. దేవదాస్. పెం టయ్య. టి చంద్రశేఖర్. చంద్రసేనుడు. బిట్ల రాజు. మల్లన్న. హరి శంకర్ గౌడ్. తదితర మిత్ర బృందం

# బర్దిపూర్ ఆశ్రమాన్ని సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట,జూన్ 29, (తెలంగాణ పత్రిక )

స్వస్తి శ్రీ విశ్వావసు నామసంవత్సర ఆశాడ శుద్ధ పౌర్ణమిను పురస్కరించుకొని శ్రీ గురుపాద పూజా మహోత్సవ ఆహ్వాన కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన కరకమలముల చేత ఆవిష్కరించి శ్రీ శ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ గారికి అందజేశారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లా డుతూ జులై నెల 10-07-2025 గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురుపాద పూజా మహోత్సవము రథ యాత్ర, తులాభారము మరియు ఆధ్యాత్మిక ప్రవచనములు, గురు చరిత్ర పారాయణము నిర్వహించబడునని, తేది: 04-07-2025 శుక్రవా రం నుండి మొదలుకొని 10-07-2025 గురువారం వరకు దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ నందు బ్రహ్మాండమైన భక్తి పారవశ్యమైన కార్యక్రమాలు ఎన్నో జరుగుతా యని, ఇట్టి భగవత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులందరూ శ్రీ గురుపాద సేవా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని పులిమామిడి రాజు మీడియా ముఖంగా పిలుపు నిచ్చారు. తదుపరి పులి మామిడి రాజు శ్రీ అవధూత గిరి మహారాజ్ గారి సుందర చిత్రపటాన్ని చిరుకా నుకగా అందించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, ఆనందగిరి మాతా, నందిని మాతా మరియు మిత్రులు బగిలి విష్ణు, నర్సింలు, రాము, కంది మల్లేష్, పరమేష్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలి

**లాభార్జన దేహంగానే పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు**

**ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి**

**సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట,జూన్ 29, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలో విచ్చలవిడిగా లాభాలే పరమావధిగా ప్రైవేట్ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానురీతంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలలో డబ్బులు వసూలు చేస్తున్నారని . ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ యంత్రాంగం ప్రతి ప్రైవేటు పాఠశాల తనిఖీ చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు సదాశివపేట సిపిఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది

**ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ**

ప్రభుత్వానిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఆవరణంలోనే బుక్స్. నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్, యూనిఫాంలో, స్కేలు ,పెన్సిళ్లు బాక్సులు, డ్రెస్లను మార్కెట్ ధర కంటే అధిక రేట్లకు విద్యార్థులకు బలవంతంగా అంటగడుతున్నాయి. ఈ రూపంలో స్కూల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి విద్య అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ ఉన్నారు ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి. ప్రభుత్వ అనుమతి లేకుండా అనేకమైన పాఠశాల నడుస్తున్న ఎందుకు విద్య అధికారులు చర్యలను తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు . ప్రైవేట్ పాఠశాలలు కేవలం వ్యాపారం కోసమే నడుస్తున్నాయని స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు ప్రభుత్వం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల ప్రైవేట్ పాఠశాలల ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ భూషణం అనిల్ ఎండి ఖయ్యూం నర్సింలు దశరథ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# బుద్ధారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్,29 (తెలంగాణ పత్రిక)

భూపాలపల్లి నియోజకవర్గం గణ పురం మండలం బుద్ధారం గ్రామం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటిం చారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిం చనున్న అంగన్వాడీ భవనాలకు అవసరమైన స్థలాలను ఈడబ్ల్యూఐడీసీ డీఈ రామ కృష్ణ, ఏఈ జీవన్ కుమార్, గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు పరిశీలించారు. అదేవిధంగా, పాఠశాల ప్రహారీ గోడ పునరుద్ధరణ పనులు, పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు ఇతర మౌలిక వసతుల కల్పనల కొరకు అధికారులతో చర్చించారు. ఇట్టి అన్ని పనులకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. త్వరలోనే ఇట్టి అన్ని పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బుద్ధారం గ్రామ బస్టాండు సెంటర్లో కొడవటంచ వెళ్లే దారిలో కొత్తగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు.

# సంగారెడ్డి లో కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు



సంగారెడ్డి జూన్ 29 (తెలంగాణ పత్రిక)

న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం.

సంగారెడ్డి పట్టణంలో కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు ఆదివారం నిర్వహించారు. మహిళలు ప్రభుత్వ అతిథి గృహం నుండి ఎఫ్ ఆర్ ఎస్ లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు తలపై బోనాలను ధరించి ఊరేగింపుగా వెళ్లారు. ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఫస్ట్ బోనం కుమ్మర్లది అవసరమని కుమ్మర్ల సంఘం తరఫున చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక బోనాల వేడుకలు ప్రదర్శన ఏర్పాటు చేశారు అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించారు. పోతురాజుల విన్యాసాలతో శివసత్తులతో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇలాంటి అప్పుడు అమ్మవారికి ఫస్ట్ గుణంగా కుమ్మర్లను ఎన్నుకోవడం వారికి బోనం ఎక్కించడం రేణుక ఎల్లమ్మ మాతకు ముందుగా బోనం ఎక్కించడం మానవాహితుగా ఉన్నదని వారు తెలపడం జరిగినది.

# పోచమ్మ ఆలయంలో గంగా నీళ్ల జాతర



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 29( తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామస్తులంతా శోభాయాత్ర నిర్వహించారు మత్స్యకారుల వలతో పవిత్ర జలాలను బాజ భజంత్రీల మధ్య దేవతల ఆలయాలకు చేరుకొని అభిషేకం నిర్వహించారు సాంప్రదాయ పద్ధతులతో నిర్వహించారు. పిల్లపాపలతో సకుటుంబ సమేతంగా పాల్గొన్న భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు పాడి పంటలను సమృద్ధి గా పండాలని వర్షాలు అనుకూలంగా కురవాలని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో వీడీసీ పెద్దలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు

# ఊరూరా ప్రారంభమయ్యిన మొహర్రం వేడుకలు



వనపర్తి జిల్లా,చిన్నంబావి మండలం

తెలంగాణ పత్రిక తేదీ జూన్29

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే మొహర్రం పండుగ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో పీర్లను చావిడిలో ప్రతిష్టించారు. కులమత తేడాలు లేకుండా జరుపుకునే పండుగలలో మొహర్రం ఒకటి. మొహమ్మద్ ప్రవక్త వారసులైన హస్సేన్,హుస్సేన్ ప్రాణ త్యాగానికి ప్రతీకగా పది రోజులు సంతాప దినాలు పాటిస్తారు.వారి గుర్తుగా చావిడిలో వారి రూపంగా పీర్లను ప్రతిష్టించి,నిప్పుల గుండం తవ్వి,భక్తులు ఆటపాటలతో సంబరాలు నిర్వహించి,దట్టీలు,తొట్లేలు సమర్పించి,కొరికలు నెరవేర్చుకుంటారు.మండలంలోని చెల్లెపాడ్,పెద్దామారూర్,కొప్పునూర్,తదితర గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా నిర్వహిస్తారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

**ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ శిరీష**



వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 29 (తెలంగాణ పత్రిక):

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శిరీష సూచించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వేడి నీరు త్రాగాలని, ఇంటి చుట్టుపక్కల చెట్ల పొదలు లేకుండా చూసుకోవాలని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంట్లోని పూల తొట్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, సంపులలో పాత నీరు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు మురికి నీరు లేకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. వేడి ఆహారం, కాచిన నీరు తీసుకోవాలన్నారు. ఏవైనా అనారోగ్య కారణాలు కనిపిస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలని సూచించారు.

# కాశి అన్నపూర్ణ పాల సంఘం చైర్మన్ గా కరికే మల్లేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 29 (తెలంగాణ పత్రిక)



ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలోని కాశి అన్నపూర్ణ పాల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.చైర్మన్ గా కరికే మల్లేష్ ఎన్నిక కాగా, డైరెక్టర్లుగా మేకల శ్రీనివాస్,మద్దెల నరేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మేకల రాజు, మల్లూరి కనకయ్య,మల్లూరి నర్సింగరావు,బండ సిద్ధులు,గవ్వల మల్లయ్య, జవాజి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**తిప్పాపూర్ గోశాలలో 137 జతల కోడెల పంపిణీ.**

వేములవాడ, జూన్, 29, తెలంగాణ పత్రిక.

కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను



అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ ఆశ్రమాన్ని సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక జూన్ 29





స్వస్తి శ్రీ విశ్వావసు నామసంవత్సర ఆశాడ శుద్ధ పౌర్ణమిను పురస్కరించుకొని శ్రీ గురుపాద పూజా మహోత్సవ ఆహ్వాన కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన కరకమలముల చేత ఆవిష్కరించి శ్రీ శ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ గారికి అందజేశారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ జులై నెల 10-07-2025 గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురుపాద పూజా మహోత్సవము రథ యాత్ర, తులాభారము మరియు ఆధ్యాత్మిక ప్రవచనములు, గురు చరిత్ర పారాయణము నిర్వహించబడునని, తేది: 04-07-2025 శుక్రవారం నుండి మొదలుకొని 10-07-2025 గురువారం వరకు దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ నందు బ్రహ్మాండమైన భక్తి పారవశ్యమైన కార్యక్రమాలు ఎన్నో జరుగుతాయని, ఇట్టి భగవత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులందరూ శ్రీ గురుపాద సేవా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని పులిమామిడి రాజు మీడియా ముఖంగా పిలుపు నిచ్చారు. తదుపరి పులి మామిడి రాజు శ్రీ అవధూత గిరి మహారాజ్ గారి సుందర చిత్రపటాన్ని చిరుకానుకగా అందించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, ఆనందగిరి మాతా, నందిని మాతా మరియు మిత్రులు బగిలి విష్ణు, నర్సింలు, రాము, కంది మల్లేష్, పరమేష్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# 30 వ తేదీన జరిగే కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు.**

**కొట్టి వెంకటేశ్వరరావు.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మరియు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు, పిలుపుమేరకు ఈ నెల 30వ తేది సోమవారం నాడు ఉదయం 11 గంటలకు జరగనున్న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు. పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ యొక్క ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, అంతే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు మరియు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా



గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు దశల వారీగా తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న, ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, సురేష్, కోటా రాంబాబు, బి ఆర్ ఎస్ నాయకులు మునీర్, మెరుపు రమేష్, రాజవరపు మురళి, తంబళ్ల శ్రీనివాస్, రిజ్వాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్లను ప్రజలకు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 29 (తెలంగాణ పత్రిక)



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పిట్టలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యెల్లంల సంజీవరెడ్డి సొంత నిధులతో పలు కుటుంబాలకు ఇంటి విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేశారు..ఈ మిటర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతుల మీదుగా ఆ కుటుంబాలకు అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మబడలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు చేయూత నివ్వడం సామాజిక బాధ్యత.

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠంలి ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కేటీపీఎస్,సీతారామ కళ్యాణ మండపంలో, రెండవ రోజు ఆదివారం కార్యక్రమాల్లో,కొత్వాల, ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన కళాకారులకు,ప్రశంసా



పత్రాలు, షీల్డ్ లి అందజేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ కళల పట్ల రోజురోజుకు ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత తరుణంలో కళలను ప్రోత్సహించే విధంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం పట్ల తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని,కొత్వాల, అన్నారు., కొత్వాల, బి ఆర్ఎస్ అధ్యక్షులు రాజు గౌడ్ కు సన్మానం" సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా,కొత్వాల, తో పాటు హాజరైన బి ఆర్ ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు, మంతపురి రాజు గౌడ్,లను నిర్వాహకులు శాలువా షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీతం, జానపద, శాస్త్రీయ ప్రదర్శన కోలాటాలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పాకాల పాటి రోశయ్య చౌదరి, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దండోరా శ్రీను, ఎల్లా గౌడ్, డిష్ నాగేశ్వరరావు, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, బాల స్వామి, మోహన్ కృష్ణ, సత్య శ్రీ, పిట్టల కృష్ణ, షేక్ ఖాసిం, హరినాథ్, ధర్మరాజుల శంకర్రావు, జొన్నాడ వీరాచారి, గడ్డం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

(తెలంగాణ పత్రిక)జూన్29 పాలేరు నియోజవర్గం



కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన దోసపాటి సతీష్ -లయ లను అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు లిశ్రీకందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ లక్ష్మీదేవి పల్లి. మండల ఇన్చార్జులుగా. కొప్పుల రమేష్ మాదిగ & కొమ్ము హుస్సేన్ మాదిగ.

**నియమిక పత్రాలు అందజేసిన. జిల్లా ఇన్చార్జ్. ములకలపల్లి రవి మాదిగ.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాలవంచ మండల కేంద్రంలోని. మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్లో. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్. ములకలపల్లి రవి మాదిగ మాట్లాడుతూ. జిల్లా ఏడో తారీఖున. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలని. ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని. ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమాన్ని. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని. మన్య శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో. అందరు మమేకమై పని చేయాలని. ఈ పండగని. అందరూ గర్వించే విధంగా. జరుపుకోవాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల సందర్భంగా. లక్ష్మీదేవి పల్లి మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిలుగా. కొప్పుల రమేష్ మాదిగ. మరియు కొమ్ము హుస్సేన్ మాదిగ నియమించారు. మాపై నమ్మకం ఉంచి. ఇన్చార్జి యొక్క బాధ్యతలు అప్పజెప్పిన. మందకృష్ణ మాది గా. కి. జిల్లా సీనియర్ నాయకత్వానికి. ధన్యవాదాలు తెలుపుతూ. రానున్న రోజుల్లో. ఎమ్మార్పీఎస్. ఏ బాధ తప్పైనా గాని. శిరసా ఊహించి పనిచేస్తామని. ఈ సభా ముఖముగా. వారందరికీ ధన్యవాదాలు తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమంలో. జిల్లా గౌరవ అధ్యక్షులు. కొత్తపెల్లి సోమయ్య మాదిగ. నల్లగట్ల ఎంకన్న మాదిగ. చెంగిల గురునాథం మాదిగ. వెంకటేశ్వర్లు మాదిగ. శ్రీనివాస్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఆషాడ మాసం బోనాల జాతర ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ వరలక్ష్మి మహాలక్ష్మి సమేత మహంకాళి అమ్మవారి దేవాలయం ప్రతిష్ట అనంతరం ఈ సంవత్సరం ఆషాడం పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఈరోజు గ్రామంలోని విశ్వకర్మ సంఘం వైశ్య సంఘం బ్రాహ్మణ సంఘం సంయుక్తంగా మహంకాళి మాతాకు పోచమ్మ మాతకు బోనాలు ఊరేగింపు చేసి అమ్మవారికి ప్రసాదం నివేదన చేసి ఆనందోత్సవాల మధ్య అమ్మవారి కృపకు భక్తిశ్రద్ధలతో బోనములు తీశారు మండల కేంద్రంలో ప్రారంభమైన ఈ మహంకాలమ్మ బోనాల జాతర ఈ మాసాంతం వరకు అన్ని కులాల వారు అమ్మవారికి బోనము ద్వారా తమ మొక్కులు చెల్లించుకొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రుల అవుతారని ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ నిర్వహణ బృందం తెలిపింది ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ సారథి మల్లు గారి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ అందరిని చల్లంగా చూసే అమ్మ మహంకాళి అమ్మ గ్రామదేవతలకు పెద్దమ్మ తల్లి అందరిని కాచే అమ్మవారి కృపకు పాత్రులయ్యే విధంగా ఈ బోనాల పండుగను జరుపుకుంటారని బోనాల పండుగ ద్వారా మన జీవన సంస్కృతిని పల్లె ప్రజల సమైక్య జీవన శైలికి అనోన్యతకు ఆత్మీయతలకు కలిసికట్టుగా పనిచేసే ఒక పవిత్ర సామూహిక దైవ కార్యక్రమంగా జరుగుతాయని ఎన్ని ఉన్నా అమ్మ అనుగ్రహం ఉండని వారు అన్నింటికీ దూరమవుతారు అమ్మల అనుగ్రహానికి పాత్రులు కాగడానికి ఈ ఆషాడ మాసం కిలకమని భక్తితో అందరూ పాల్గొనాలని కోరారు

# వెంకయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 29)



నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామానికి చెందిన స్వర్గీయ బండారు వెంకయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది.ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో అసంఘటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రారవి,జట్టంగి వెంకన్న,నూకమళ్ల వీరస్వామి, ఆర్ఐ రవి,పమ్మి రవి,సాంస్కృతిక సారథి విజయ్,బద్రి, కళాకారులు కరాటే వేణు,జమ్మి వీరబాబు,తల్లడ శ్రీను,గండమాల అంజిబాబు పాల్గొని వెంకయ్యకు నివాళులర్పించారు.ఈసంద వారు మాట్లాడుతూ వెంకయ్య సేవలు మరువలేనివి అన్నారు.

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యక్రమానికి తరలిన రాయికల్ బీజేపీ శ్రేణులు

రాయికల్,జూన్ 29(తెలంగాణ ప్రతిక):




తెలంగాణ పసుపు రైతుల నిరీక్షణలకు తెరదించుతూ, జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం నిజామాబాద్‌లో స్థాపించబోతున్న నేపథ్యంతో ఆదివారం జరిగే ఆవిష్కరణ కార్యక్రమానికి రాయికల్ నుంచి బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.పార్టీ నాయకుల పిలుపుతో శ్రేణులు భారీ సంఖ్యలో బస్సులు, వాహనాల్లో నిజామాబాద్ బాట పట్టగా,ఈ కార్యాలయం స్థాపన ద్వారా పసుపు రైతులకు మార్కెట్ విస్తరణ, స్థిరమైన మద్దతు ధర వంటి అంశాల్లో మెరుగైన భవిష్యత్ లభించనున్నదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాయికల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ, "పసుపు బోర్డు స్థాపన సాధ్యపడిన దానికి ప్రధాని మోదీ, ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ ప్రభుత్వం కృషి నిదర్శనమే.రైతులకు ఇది చారిత్రాత్మక విజయంగా నిలుస్తుంది,"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కునారపు భూమేష్, బన్న సంజీవ్, సుంటి గీకర్ రాము,మచ్చ నారాయణ, బోడుగం శ్రీకాంత్ రెడ్డి,కడపటి రాజేందర్, కొంగరి తిరుపతి,అల్లే నర్సయ్య, ఎల్లా గౌడ్,కడార్ల శ్రీను,గోపి,వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి .. చర్యలు తీసుకోవాలి



తెలంగాణ పత్రిక, జూన్ 29 ఖమ్మం స్టాపర్ వైరా: బిఆర్ఎస్ పార్టీ భయంతోనే మీడియాపై దాడులు చేస్తుందని వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు అన్నారు. మహా న్యూస్ టీవీ ఛానల్ ఆఫీస్ పై దాడి చేయటాన్ని ఆయన ఆదివారం ఖండించారు. ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ మహా టీవీ న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి%స్త్ర% చేయడం చాలా హేయమైనా చర్య అని సమాజంలోని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారని, సమస్యలను వాస్తవాలను నిజాలను ప్రజలకు నిర్భయంగా చెప్పే మీడియాపై దాడి చేయడం సమంజసం కాదని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు

## చిరంజీవిని ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ,నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం నియోజక వర్గం , పాల్వంచ మండలం జగన్నాథపురం పెద్దమ్మ తల్లి గుడి వద్ద శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ నందు మాజీ పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం మనమడు (మహీపతి ప్రవీణ్ కుమార్- హరిత, కుమారుడు) జతిన్ సాయి పంచకట్టు వేడుకకు హాజరయి చిరంజీవిని ఆశీర్వదించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు వీరితోపాటుగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ నాయకులు బొబ్బాల. వెంకట్ యాదవ్,,కొమ్మరాజు. విజయ్,కొత్తగుండ్ల. సీతయ్యతేజావత్. శ్రీనివాస్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి మహిళా మృతి



తెలంగాణ పత్రిక,చిట్యాల: మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి (57) ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన చిట్యాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి (57) ఈనెల 27న తన వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలంలోని కాకర్లపల్లెకు వెళుతుండగా మార్గమధ్యలో చిట్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చేరుకోగానే ద్విచక్ర వాహనానికి పంది అడ్డు రావడంతో ఆమె కింద పడిపోయింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన చుట్టూ ప్రక్కల వారు ఆమెను చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగానే ఆమె పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆమెను హన్మకొండ సమీపంలోని ఎస్ఎస్ఆర్ ఆస్పత్రికి తరలించారు. అయినప్పటికీ పరిస్థితి పూర్తిగా విషమించడంతో ఆమెను ఆదివారం ఉదయం హైద్రాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతురాలికి భర్త రవీందర్ ఉన్నారు..

## ఎస్సైని సన్మానించిన మాల మహానాడు జిల్లా నేతలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు తీసుకున్న రమాకాంత్ ని ఈరోజు మాల మహానాడు జిల్లా నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్ నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ మాల మహానాడు జిల్లా బాధ్యులు ఎడబోయిన రాజు,గంభీరావుపేట మాజీ ఎంపిటిసి మాల మహానాడు జిల్లా బాధ్యులు ఎగదండి స్వామి ఎస్సైని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు



# నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 29: నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హెూం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అంధించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు కే.లక్ష్మణ్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు అమిత్ షాకు సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హెూం మంత్రి వినాయక నగర్ చేరుకుని నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుండి కాన్వాయ్



ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకార యూనియన్



లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పసుపు బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలి..

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్..

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 29.బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికాన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల 14వ మహాసభ నర్సాపురం గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఎలగందుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు వెంటనే మంజూరు



చేయాలని డిమాండ్ చేశారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, మరుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్ నాయకులు బాలగోని సత్యనారాయణ, పులిపల్పుల మల్లేశం, సల్వాద్రి రవీందర్, బోడిగే సుదర్శన్, అంబటి అంజయ్య, మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, నార్కెట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి, మేడి దేవేందర్, పోశబోయిన బొందయ్య, చేగురి పాపయ్య, సాలిగంజి కృష్ణ కుమార్, బోడ సునీత, రేణుక, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు ఈ మహాసభ చర్చించి ఈ కింది తీర్మారాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 1. వలిగొండ మండలంలో ఉన్నటువంటి సాగునీటి కాలువలు, భీమలింగం కాలువలను పూర్తి చేసి రైతులకు సాగనిరు అందించాలి 2. భీమలింగం కాల్వను వెల్వర్తి నుండి 5 మీటర్ల వెడల్పుతో చివరి ఆయకట్టు ఆయన దుపెల్లి ఎల్లమ్మ చెరువు వరకు పొడిగించి పూర్తి చేయాలి 3. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి 4. విద్యుత్ ట్రాన్స్ ఫార%శీ% రిపేరు సెంటర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి , 5. మూసి నది ప్రక్షాళన చేసి వ్యవసాయా రంగానికి స్వచ్ఛమైన నీరు అందించాలి 6. ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్లో ఉన్న బాకాయిలను వెంటనే విడుదల చేసి పని దినాలను పెంచాలి 7. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలి.

# 12వ వార్డులో ఇంటింటికి బీజేపి గొడుగుల పంపిణీ

గజ్వేల్ టౌన్, జూన్ 29,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ 12వ వార్డులో బీజేపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ బీజేపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆదివారం గొడుగుల పంపిణీ కార్యకరమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీ 12వ వార్డులో 129 పోలింగ్ బూత్ బీజేపి అధ్యక్షుడు గడియారం రాజేశ్వర్ చారి ఆధ్వర్యంలో లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం వీక్షించిన అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల నిమిత్తం గొడుగులు ప్రత్యేకంగా తయారు చేయించి 12వ వార్డు ప్రజలకు ఇంటింటికి గొడుగుల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్, నాయిని సందీప్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారన్నారు. వికసిత భారత్ లక్ష్యంగా దూసుకుపోతూ, ఇప్పటికే అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకొని



4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశంగా తీర్చిదిద్దారు వారి అడుగుజాడల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వర్తింప చేయటంలో ముందుంటున్నాము, దాంట్లో భాగంగా ఆదివారం 12వ వార్డులో బీజేపి నాయకులు అందరం కలిసి వర్షాకాలానికి అవసరమైన గొడుగులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.



ఈకార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, బీజేపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, గజ్వేల్ బీజేపి నాయకులు పంజాల రాజు గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి కుమార్, బీజేపి సీనియర్ నాయకులు మంద వెంకట్, కాశమైన సందీప్, 128 పోలింగ్ బూత్ అధ్యక్షుడు భైరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

బోథ్, జూన్ 29,తెలంగాణ పత్రికబోథ్ సామాజిక ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని, వారం రోజుల్లో పూర్తిస్థాయి డాక్టర్లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, ఇన్చార్జి మినిస్టర్ లను కలిసి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టలని కోరినట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారుబోథ్ సామాజిక ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం పరిశీలించి, డాక్టర్లతో సమస్యలను చర్చించారు, ఉద్దేశపూర్వకంగా దీర్ఘకాలిక సెలవులు పెట్టిన సదరు వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కి విన్నవించనున్నట్టు తెలిపారు.ఈ ప్రాంతం వైద్య ప్రాదయినిగా ఉన్నటువంటి బోత్ సామాజిక ఆసుపత్రి త్వరలోనే నూతన హంగులతో జిల్లా ఇన్చార్జ్ మంత్రి ప్రారంభిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆస్పత్రిలో వైద్యుల కొరత, జనరేటర్, అంబులెన్స్ సౌకర్యం, నూతన భవనం ప్రారంభోత్సవం, గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన ఆదివాసి పేద బడుగు బలహీన వర్గాలకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని రేపు జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు బృందం తెలిపింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ నాజర్ అహ్మద్,



మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్రహర్, షేక్ షాకీర్,జగన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి గుంతలో జారిపడి మహిళా మృతి



ఊరుకొండ జూన్ 29 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో నీటి గుంతలో జారిపడి మహిళా మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన చిక్కొండ పద్మమ్మ (45) తన భర్త చిక్కొండ కోటయ్య ఊరుకొండపేట శివారులోని తన సొంత పొలంలో గుంటుక తోలుతుండగా అతని వెనకాలే చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఉన్నది. నీళ్లు తీసుకురావడానికి నీటి గుంత వద్దకు వెళ్లి కాలుజారి అందులో పడిపోయినది. చాలాసేపటి వరకు భార్య పద్మమ్మ రాకపోయేసరికి భర్త కోటయ్య వెళ్లి నీటి గుంత వద్ద చూడగా అందులో కనిపించేసరికి రోధిస్తూ ఉండగా పరిసర ప్రాంత రైతులు వచ్చి నీటి గుంతలో నుండి పద్మమ్మను బయటకు తీశారు. ఆమె అప్పటికే మృతి చెందినదని స్థానికులు తెలిపారు.

## మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషిని కోల్పోవడం బాధాకరం టీజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్





జహీరాబాద్ ప్రతినిధి జూన్ 29(తెలంగాణ పత్రిక) జహీరాబాద్ పట్టణానికి చెందిన రాయల్ ట్రాన్స్పోర్ట్ యజమాని ఇసాం సెట్ మృతి చెందడం బాధాకరమని వారి మృతి కుటుంబానికి తీరనిలోటని టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ అన్నారు వారి భౌతిక కాయం సందర్శించి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితోపాటు మొహమ్మద్ కుతుబుద్దీన్ ఖాన్ సబ్ నసీర్ తదితరులు ఉన్నారు సివిల్ కాంట్రాక్టర్ జేజే జావిద్ మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకొని ఆదర్శ్ నగర్ లో వారి నివాసంలో జేజే జావద్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు మొహమ్మద్ కుతుబుద్దీన్ బాసిత్ ఖాన్ సాబ్ నసీర్ తదితరులు ఉన్నారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి

**- పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం యొక్క ధ్యేయం-మంత్రి అడ్లూరి**

గొల్లపల్లి జూన్ 29తెలంగాణ పత్రిక గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,వృద్ధుల మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం గొల్లపెల్లి మండలనికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రిగా పంపిణీ చేయడం సంతోషంగా ఉంది అని అన్నారు.అదేవిధంగా ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మండల అధికారులు,స్పెషల్ ఆఫీసర్ ప్రజాప్రతినిధులు నాయకులు చూసుకోవాలని అన్నారు అదేవిధంగా నూతనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నాలుగు శాఖలకి బాధ్యతలు కావున వాటికి సంబంధించిన సమస్యలు ఏమి ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురండి నేను వారంలో రెండు రోజులు తప్పక నియోజకవర్గంలోనే ఉంటాను అని మాట ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్



రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ పురంశెట్టి వెంకటేశం రేవెళ్ళ లింగయ్య గౌడ్ ఇర్నాల రాజేశ్వర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మదాసు రవి యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న కోంద్ర గంగారెడ్డి నేరెళ్ళ దేవేందర్ గౌడ్ కాషా



గంగాధర్ కొండ వెంకటేష్ గౌడ్ అవునూరి శ్రీధర్ శనిగారపు మల్లేశం ఓరుగంటి తిరుపతి కొక్కుల జలంధర్ రామ్ మ్మోహన్ రెడ్డి చెవులమద్ది గంగాధర్ గురిజాల బుచ్చిరెడ్డి తాడగొండ విజయ్ చిర్ర దిలీప్ నల్ల విక్రమ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సల్లంగా చూడు పోచమ్మ తల్లి....

**- రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు..**

**- కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి ప్రత్యేక పూజలు..**

చిగురుమామిడి,జూన్29 (తెలంగాణ పత్రిక):సల్లంగా చూడు పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ప్రతి గడప నుండి నెత్తిన బోనం పెట్టుకొని డప్పు చప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య గొర్రెపోతులు,కోడిపుంజులు తీసుకొని ఆలయం వద్దకు చేరుకొని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో




ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా పిల్లా జెల్లతో కలిసి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రెడ్డి సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో రెడ్డిలమంతా మరింత ఐక్యతతో మరింత ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజామాజీ సర్పంచ్ నాగేల్లి వకుళా లక్ష్మారెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి, రెడ్డి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి,ఉపాధ్యక్షులు నల్లాల రాజిరెడ్డి,హనుమండ్ల కనకరెడ్డి,కార్యదర్శి కాటం రత్నాకర్ రెడ్డి,డైరెక్టర్ లు చామకూర శ్రీనివాస్ రెడ్డి,చామకూర మోహన్ రెడ్డి,చామకూర సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు నల్లాల మధుసూదన్ రెడ్డి,పింగిలి రాంరెడ్డి,పింగిలి రవీందర్ రెడ్డి, కాటం సంపత్ రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,నాగెల్లి వేణుగోపాల్ రెడ్డి, నల్లాల రఘునాథ్ రెడ్డి,నల్లాల శ్రీనివాస్ రెడ్డి,కాటం సంజీవ్ రెడ్డి,కాటం తిరుపతిరెడ్డి,కాటం వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాగన్నగూడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సిపిఐ మహాసభ

తుర్కయంజాల్ మున్సిపాలిటి జూన్ 29 (తెలంగాణ పత్రిక):- తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో సీపీఐ రాగన్నగూడ శాఖ మహాసభ జిల్లా సమితి సభ్యులు పి శివకుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచేసిన ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం అంటే అది ప్రజల సిద్ధాంతమని,నిరంతరం ప్రజల సమస్యలపై పనిచేసే సిద్ధాంతం అని అన్నారు.ప్రజల కష్టాలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా ఉంటుందని అన్నారు.దేశంలో ప్రజలు తీవ్రమైన ఆర్థిక అసమానతలతో ఉన్నారని,ఆర్థిక సమానత్వాన్ని సాధించకుండా దేశం ముందుకు పోదని అని అన్నారు.రాగన్నగూడ శాఖ పరిధిలో అనేకమైన డ్రైనేజ్ సమస్యలు,మంచినీటి సమస్యలు,కాలనీ రోడ్డు



సమస్యలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని అన్నారు.రాగన్నగూడ వార్డు పరిధిలో అనేక సమస్యలపై సిపిఐ పార్టీ పోరాడుతుందని అన్నారు.యువత మత్తుకు బానిస కాకుండా విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించాలని వారు తెలిపారు.అనంతరం సిపిఐ రాగన్నగూడ శాఖ నూతన కార్యదర్శిగా పల్లపు శివకుమార్,సహాయ కార్యదర్శిలుగా శ్రీకాంత్,లోకేష్ లతో పాటు 9 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు పి. శివకుమార్ గౌడ్,జనార్ధన్,శ్రీనివాస్ గౌడ్,కొండిగారి శివకుమార్,శ్రీకాంత్,గోవర్ధన్,లోకేష్,పృధ్వి,వంశీ,నాగేశ్వర్,దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జంగి కె గ్రామ పట్లోలా గోపాల్ సార్ ముదిరాజ్ తపస జిల్లా గౌరవ అధ్యక్షులు పదవి విరమణ సన్మానసభకు భారీగా హాజరైన అభిమానులు

తెలంగాణ పత్రిక జూన్ 29జంగి గ్రామానికి చెందిన పట్లోలా గోపాల్ ముదిరాజ్ కుటుంబం ఉద్యోగాలలో వారి కుటుంభం లో ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు వారు చిన్నప్పటి నుండి ఎన్నో అష్టకష్టాలు పడి వాలా పెద్దలు ఎంత కష్టమొచ్చిన గొప్పగా చదివించి జాబు వచ్చే వరకు వారు పట్టుదలతో కష్టాలను సైతం లెక్కచేయకుంట ఉద్యోగాలు సాధించి జంగి కె గ్రామానికి పేరు ప్రఖ్యతలు తెచ్చిన కుటుంబం పట్లోలా కుటుంబం జహీరాబాద్ లో ఆనంద్ నగర్ గార్డెన్ లో జరిగిన గోపాల్ సార్ పదవి విరమణ వీడ్కోలు సభకు జిల్లా నలుమూలల నుండి జంగి కె గ్రామం నుండి వివిధ గ్రామాల కుల బంధువులు అభిమానులు ఉపాధ్యాయులు టీచర్లు గోపాల్ సార్ దగ్గర విద్యను అభ్యసించిన పెద్ద పెద్ద స్థాయి నాయకులు అధికారులు అనధికారులు భారీగా పాల్గోని గోపాల్ సార్ కుటుంబాన్ని ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు మంచి జీవితాన్ని కలగజేయాలని వచ్చిన ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈయొక్క కార్యక్రమం అంగరంగ వైభావంగా వేల సంఖ్యలో అభిమానులు ముదిరాజ్ బంధువులు రావటంతో పంక్షన్ హాల్ గార్డెన్




కిక్కిరిసిపోయింది వచ్చిన వారందరికీ మంచి భోజనాలు ఏర్పాటు చేసి అలాగే గోపాల్ సార్ వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది

## వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన:బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 29:వెల్ నెస్ అడ్వాన్సుడ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిజామాబాదులో ప్రారంభించడం అభినందనీయమని మాజీమంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా,అత్యాధునిక వైద్య విధానంతో ఏడవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఆదివారం వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజమాన్యంసుమన్ గౌడ్,వివేకానంద రెడ్డి,అసద్ ఖాన్, నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలోనగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఎదురుగాప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్,నూడ చైర్మన్ కేశ వేణు,కాంగ్రెస్ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి,హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. మా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు



అందుబాటులో ఉన్నాయన్నారు. కార్డియాలజీ,న్యూరాలజీ, గైనాలజీ,ఈ ఎన్ టీ, పల్మనాలజీ,క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం నిజామాబాదులో అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు,హాస్పిటల్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మాన్ కిబాత్ ను వీక్షిస్తున్న మండల బిజెపి నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన మాన్ కి బాత్ 123 ఎపిసోడ్ కార్యక్రమాన్ని వీక్షించారుఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, కిషన్ రావు, గుర్రం నాగరాజుగౌడ్, డాక్టర్ సత్యనారాయణ, విగ్నేష్ గౌడ్, దేవేందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ చారి, చంద్రం యాదవ్, పుల్యా నాయక్, దండవేణి రాజు, నాయకపు నరేష్ ,రాజేష్, నరేష్, వెంకటేష్ తోపాటు నాయకులు పాల్గొనడం జరిగింది.



## వేములవాడ రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

వేములవాడ, జూన్,29, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ మొదలైంది. భక్తులు ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకుని. రాజన్న అందర్నీ చల్లగా చూడు అని వేడుకున్నారు. క్యూ లైన్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం 26,788 మంది భక్తులు సాయంత్రం 4,20 నిమిషాల వరకు దర్శించుకున్నారని ఈవో రాధా బాయి తెలిపారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ చంటి పై పీడీ యాక్ట్ అమలు : పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 29) చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ ఏ చంటి 35సం,, పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు,



బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చినను హామీలను పూర్తిగా విస్మరించింది

**- బి ఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గంప శశాంక్**

కామారెడ్డి, జూన్ 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ పాల్వంచ మండల యువజన విభాగం సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర టిఆర్ఎస్ యువజన నాయకులు గంప శశాంక్ మాట్లాడుతూ పాల్వంచ మండలంలో ఉన్న యువకు లను బి ఆర్ఎస్ గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసి ప్రస్తుత ప్రభుత్వము చేస్తున్న అన్యాయాలను ఎండగట్టే విధంగా యువత ముందుకు ఉండాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సమరానికి యువత సిద్ధంగా ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పి పార్టీ విజయం సాధించాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చిన 6 గ్యారంటీలను 420 హామీలను గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఈ విషయం పట్ల చైతన్యం పరచాలని వారు పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ ప్రజలను మోసం చేసి గెలిచిన



కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ఈ సందర్భంగా యువకులకు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి గౌడ్ పాల్వంచ మండల యువజన ఇన్చార్జి, లస్కర్ నాయక్ మాచారెడ్డి మండల యువజన అధ్యక్షుడు, దేవరాజ్ గ్రామ అధ్యక్షులు, వివిధ గ్రామ యువజన విభాగ అధ్యక్షులు పాల్గొన్నారు

# పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందించిన తుంబురు దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 29) ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం నందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో అనేక జట్లు పాల్గొన్నాయి.కాగా ఈ రోజు జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ జట్లకు ట్రోఫీ లను అందజేశారు.మొదటి విజేత జట్టు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 25000 ప్రైజ్ మణిని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అలాగే ద్వితీయ జట్టు కు సైదులు 15000 రూపాయలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా దయన్న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుతాయని,మట్టిలో మాణిక్యాలు కూడా గ్రామ స్థాయి నుంచి పై స్థాయి కి వెళతాయని ఆకాంక్షించారు. గతః పది రోజులుగా పి ఎస్ ఆర్ యూత్ మరియు నిర్వాహకులని దయాకర్



రెడ్డి గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఏ ఏం సి డైరెక్టర్ పంతులు నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,కొంపల్లి.మహేష్,మద్ది.కిషోర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ .శేఖర్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, బత్తినీ.మహేష్,నవీన్,సతీష్ తదితర పి ఎస్ ఆర్ యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# బోనమెత్తిన ఎమ్మెల్యే రామారావు పటేల్...

నిర్మల్ జిల్లా ముధోల్ జూన్ 29 (తెలంగాణ పత్రిక) ఆషాఢమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకొని ముధోల్ మండల కేంద్రంలో భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భక్తులతో కలిసి బోనమెత్తి మొక్కు చెల్లించుకున్నారు. ఆలయం వరకు బోనాలతో పాటు ఫలహార పండ్లు, తొట్టెల, అమ్మవారి శకటాలతో పాటు పోతురాజుల విన్యాసాలు, డప్పువాయిద్యాల మధ్య భారీ ఊరేగింపుతో వచ్చి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన

మునగాల – ప్రతినిధి, జూన్ 29, (తెలంగాణ పత్రిక) మహాజన నేతపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి మునగాల మండల కో ఇన్చార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాతకోట్ల బాలయ్య మాదిగ, ల ఆధ్వర్యంలోజరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, హాజరై మాట్లాడుతూ, జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జండా దిమ్మెలనునిర్మించుకొని ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు, అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన జెండా గద్దె శంకుస్థాపన పనులు ప్రారంభించడం జరిగింది.



ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పెద్ద మాదిగ, కుడుముల వీరయ్య, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మంద రాజేష్, పాతకోట్ల సురేష్, మునగలేటి వెంకటేశ్వర్లు, చిర్రా వీరబాబు, పాతకోట్ల గోవర్ధన్,చీర్ర వంశీ, గద్దల,గిరి,కన్నెకంటి ఉప్పలయ్య, చిర్రా వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి కార్మిక సంఘం జిఎం కమిటీ సభ్యత్వానికి గొల్లపల్లి రాంచందర్ రాజీనామా

శ్రీరాంపూర్, తెలంగాణ పత్రిక , (మంచిర్యాల జిల్లా స్టాఫర్ ), జూన్ 29: శ్రీరాంపూర్ ఏరియాలో గుర్తింపు పొందిన ఏఐటీయూసీ కార్మిక సంఘం జిఎం కమిటీ సభ్యునిగా కొనసాగుతూ, పార్టీ కార్యక్రమాలకు తగిన న్యాయం చేయలేకపోతున్నందున, నేను నా పదవికి మరియు పార్టీ సభ్యత్వానికి వ్యక్తిగత కారణాల దృష్ట్యా, తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు జిఎం కార్యాలయం



యందు అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న గొల్లపల్లి రాంచందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగత ఆలోచనల ప్రకారంగా తీసుకున్నది. ఇకపై నేను సింగరేణి సంస్థలో నా విధులను మరింత సమర్థతతో నిర్వహించేందుకు కృషి చేస్తాను అని తెలియచేసారు.

# డీఎస్? విగ్రహాన్ని ఆవిష్కరించిన అమిత్?షా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 29: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో ఆదివారం ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి డి.శ్రీనివాస్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి అమిత్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్,రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యానారాయణ గుప్తా, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, డీఎస్ సోదరుడు సురేందర్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశవేణు, కాంగ్రెస్ నాయకులు జావిద్, ఎంపీ అర్వింద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్ , జూన్ 29, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత రావు, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తీగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ , డాకిరెడ్డి బుచ్చిరెడ్డి, శాంతం స్వామి, రాజలింగం గౌడ్, జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్, ఆర్అండ్ఆర్ కాలనీ సీనియర్ నాయకులు జయాల వేణుగోపాల్, నాయిని శ్రీనివాస్, వర్గల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన రెడ్డి, హనుమంత రెడ్డి, జాలిగామ కాంగ్రెస్



నాయకులు నవీన్ , జాలిగామ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి..

**- యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆదివారం రోజున పత్రిక ప్రకారం ద్వారా తెలియజేస్తూ సోమవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్లోని ఇందిరా పార్క్ దగ్గర తెలంగాణలో అన్ని యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాదవ ఆత్మగౌరవ సభ సంఘాలకు పార్టీలకు అతీతంగా హాజరై



విజయవంతం చేయాలని కోరారు అనంతరం వారి డిమాండ్లను తెలుపుతూ యాదవులకు వెంటనే మంత్రివర్గంలో స్థానం కల్పించాలి.యాదవుల జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలి.రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి.యాదవ కార్పొరేషన్ కు 10,000 కోట్ల రూపాయలు కేటాయించాలి.స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాలలో బీసీలకు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయాలని తెలిపారు డిమాండ్ల సాధన కోసం స్వచ్ఛందంగా యాదవ కులస్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# సిద్దిపేట మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుంది

**- సమైక్యత వజ్రోత్సవాల్లో రూ. 7.5 లక్షల అవినీతి**

**- అధికారులపై సిబిఐ, విజిలెన్స్ తో సమగ్ర విచారణ చర్యలు తీసుకోవాలి.**

**- బి ఆర్ ఎస్ కౌన్సిలర్ ధర్మవరపు బ్రహ్మం**


సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 29 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట మున్సిపాలిటీ లో అవినీతి రాజ్యామేలుతుందని సిద్దిపేట పట్టణ 38 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ 2022లో జరిగిన తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల్లో దాదాపు 7.5 లక్షల రూపాయల అవినీతి జరిగిందన్నారు. సిద్దిపేట మున్సిపల్ అధికారులు వజ్రోత్సవాలకు సంబంధించిన ఖర్చు రూ30లక్షలు చూపెట్టారని వాటికి సంబందించిన బిల్లులు కలెక్టర్ కార్యాలయానికి అందించగా.. వారు రూ. 7,50,000, రూ.15,00000లక్షలను చెక్కుల రూపంలో అందించారన్నారు. మిగతా రూ. 7,50,000 క్యాష్ రూపం లో అందించారని అధికారులు స్వయంగా ఆర్ టి ఐ దరఖాస్తు ద్వారా తెలిపారని అన్నారు. మున్సిపల్ ఎజెండా లో కేవలం రెండు చెక్కులు



రూ. 22,50,000 లెక్కలు మాత్రమే చూపించారని.. మరి క్యాష్ రూపంలో వచ్చిన రూ.7,50,000 ఎందుకు చూపెట్టలేదని ప్రశ్నించారు. మరి ఆ నగదు రూపంలో ఉన్న డబ్బులు ఎటు వెళ్ళాయన్నారు. ఇలాంటి అవినీతి సిద్దిపేట మున్సిపాలిటీ లో రాజ్యం ఎలుతున్నారని ఇది మచ్చుకు మాత్రమే ఇలాంటి మరెన్నో అవినీతి జాడలు అక్కడ రాజ్యమేళుతున్నాయాన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీ అధికారులపై సిబిఐ, విజిలెన్స్ తో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడికి సన్మానం...

మల్లాపూర్ జూన్ 29 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం మండలా ధ్యక్షుడిగా నియమితులైన పాతదాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన ఎనగందుల రమేశ్ నియమితులయ్యారు. కాగా ఆయనను సన్మానించిన మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హన్మండ్లు,కొత్తూరి గంగారెడ్డి ఇప్పపెల్లి గణేష్, గాదె మనోహర్, కొమిరెడ్డి రాజా రెడ్డి,మొగలి రాజేందర్,కోడిసేర్ల గంగారాం,రవి, గాజుల రంజిత్ నూతిపెల్లి రాజేందర్ ఆడెపు వెంకట్ మామిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు మండల అధ్యకులు చిన్నారెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి



చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమములో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్కా అంబర్ ప్యాకెట్లు స్వాధీనం




నర్సంపేట జూన్ 29 తెలంగాణ పత్రిక మహబూబాధ్ నుండి నర్సంపేట కి ఒక ఓమ్ని వ్యాన్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ లు తిష్కోస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం రోజు ఉదయం నర్సంపేట టౌన్ సీఐ రఘుపతి రెడ్డి , ఎస్ఐ రవి కుమార్ సిబ్బంది మహబూబాధ్ రోడ్డు సర్వపురం బంక్ వద్ద అట్టి ఓమ్ని వాన్ నీ పట్టుకోవడం జరిగింది.అట్టి వాహనంలో దాదాపు 2,00,000/- విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లు పట్టుబడినవి. అట్టి వ్యక్తి పేరు ముత్తినేని. వీరన్న తండ్రి రాములు గ్రామం కమలాపురం, నర్సంపేట అని చెప్పినాడు. అట్టి వాహనంను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

# దొంగ సర్టిఫికెట్లకు అడ్డాగా ప్రగతి విద్యాలయం

### - బోగస్ సొసైటీతో ప్రయివేటు పాఠశాల నిర్వహణ

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 29) మైనర్ బాలికలకి కళ్యాణ లక్ష్మికి దొంగ సర్టిఫికెట్ల జారీ అధికారులు విచారణ చేపట్టి పాఠశాలను సీజ్ చేయాలి. బోగస్ సొసైటీతో పాఠశాల నిర్వహణప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్జిల్లా కలెక్టర్ అనుదీప్ సార్ విచారణకు ఆదేశించాలి కూసుమంచి న్యూస్ పేరుకి ప్రయివేటు పాఠశాల కాని,ఆ పాఠశాలలో చదువు మాత్రం ఉండదు.చదువు చెప్పకున్నా ఆ పాఠశాలలో ఇచ్చే దొంగ సర్టిఫికెట్లకు మాత్రం మార్కెట్ లో భారీ డిమాండ్ ఉంటుంది.ఇదెక్కడో కాదు పాలేరు నియోజకవర్గ కేంద్రం కూసుమంచి మండల కేంద్రంలోని ప్ర'గతి' తప్పిన విద్యాలయం.చదువు రాని వాళ్లకి సైతం చదివినట్లుగా దొంగ స్టడీ సర్టిఫికెట్లను ఇష్టారీతిన ఇవ్వడంలో పాఠశాల నిర్వహకునిది అందె వేసిన చెయ్యి.ఒకటికి మూడు,నాలుగు అడ్మిషన్ రికార్డులను మెయింటైన్ చేస్తూ సాఫీగా దొంగ సర్టిఫికెట్ల దందా కొనసాగిస్తున్నాడు.నన్నెవరూ ఏం చేయలేరు అంటూనే, అడిగినంత సొమ్ము మట్ట చెబితే చదువురాకున్నా ఫర్వాలేదు ఒకటి నుండి తొమ్మిదో తరగతి వరకు దొంగ స్టడీ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నాడు. ఇతర పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సైతం దొంగ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నారు.గతంలో ఓ సారి అడ్డంగా దొరికిపోయిన సదరు పాఠశాల నిర్వాహకుడు విషయం బయటకి పొక్కకుండా గుట్టుగా సమస్యను పరిష్కరించుకున్నాడు.ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్ ఈ పాఠశాలలో ఒకటి నుండి పది తరగతుల వరకు పదో తరగతి,ఇంటర్ పాసైన వారిని,ఒకరిద్దరు డిగ్రీ,పీజీ బిఈడి చందివిన వారిని ఉపాధ్యాయులుగా నియమించి విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడుతున్నారు.కనీస విద్యార్హత లేని వారితో బోధన చేయిస్తూనే,ఫీజులు మాత్రం వేలకు వేలు వసూల్ చేస్తున్నారు.ఇదిలా వుండగా దొంగ సర్టిఫికెట్లను ఇష్టారీతిన ఇచ్చిన విషయంలోవిద్యాశాఖ ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ప్రగతి విద్యాలయంను సీజ్ చేస్తే ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుంది. దీనికి తోడు రికార్డులను స్వాధీనం చేసుకుంటే గతంలో చదివిన విద్యార్థులకు,దొంగ సర్టిఫికెట్లను తీసుకున్న వారి పరిస్థితి సైతం అగమ్యగోచరం అవుతుంది.మూడు పువ్వులుగా దొంగ సర్టిఫికెట్ల దందా బోగస్ సొసైటీ పేరుతో ప్రగతి విద్యాలయం అనే ప్రయివేటు పాఠశాలను నడిపిస్తూ యధేచ్ఛగా దొంగ సర్టిఫికెట్లను ఇస్తూ లక్షల రూపాయలను అమాయక ప్రజల నుండి దోచుకుంటున్న వైనం కూసుమంచి మండల కేంద్రంలోని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అంతటితో ఆగకుండా మా పాఠశాలలో ఒకటి నుండి పదో తరగతి వరకు అనుమతి ఉందని మీకు ఏ సర్టిఫికెట్ కావాలన్న సరే వెంటనే ఇస్తానని తల్లితండ్రులకు మాయ మాటలు చెబుతూ విద్యార్థుల తల్లితండ్రులను ఆకట్టుకోవడంలో పాఠశాల నిర్వహకుడు పెద్ద దిట్ట.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇష్టారాజ్యంగా దొంగ సర్టిఫికెట్ల దందా కొనసాగిస్తున్న ప్రగతి విద్యాలయం పై విచారణ చేపట్టి పాఠశాల అనుమతులు సీజ్ చేసి,







నిర్వహకుని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

# బోనాల పండుగను ఘనంగా నిర్వహించాలి



### - పటాన్చెరు శాసన సభ్యులు -గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు జూన్29 (తెలంగాణ పత్రిక) పటాన్చెరు పట్టణంలోని శ్రీ రామాలయంలో బోనాల పండుగ తేదీ ఖరారు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో, కార్పొరేటర్ మెట్టు కుమార్ గారి అధ్యక్షతన జరిగింది పట్టణం లోని ప్రముఖులు, పెద్దలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు ఆశాడమాస బోనాల పండుగను జూలై 21వ తేదీ సోమవారం నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా శాశన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది మన ఆత్మగౌరవం, భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తుంది. పటాన్చెరులో ఈ పండుగను శుభ్రత, భద్రత, సమగ్రతతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, అని పిలుపునిచ్చారు. యువత భాగస్వామ్యంతో సామాజిక సమైక్యత మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ , మాజీ జడ్పీటీసీ మాణిక్యం , ప్రతాప్ గౌడ్ , ప్రకాష్ రావు, భోజయ్య , ఎట్టయ్య, వెంకటేష్, నరసింహచారి తదితర పట్టణ ప్రముఖులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ వివాదంలో ఓ మహిళ ఆత్మహత్యాయత్నం

### - మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స

తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ జూన్ 29:వేములపల్లి మండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామంలో ఓ వివాహిత భూ వివాదంలో శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది బాధితురాలు కట్ట అనూష తెలిపిన వివరాల ప్రకారం బుగ్గబాయిగూడెం గ్రామ వాసి కట్టా పుతిలిబాయి కి సంబంధించి మూడు కుంటల భూమిని అదే గ్రామానికి చెందిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి కబ్జా చేసి కంచ వేస్తున్న సమయంలో పుతిలిబాయి నా భూమిని వదిలి నీకు సంబంధించిన భూమిలో మాత్రమే కంచ వేసుకోమని మర్యాదపూర్వకంగా చెప్పిన వినకుండా బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఈ భూమి నేను డబ్బులు ఇచ్చి కత్తి వనజాత,సుధాకర్ రెడ్డి ల దగ్గర కొన్నానని బెదిరించాడు,దానికి పుతిలిబాయి సుధాకర్ రెడ్డి దగ్గర కొన్న పొలం ఎకరం ఐదు (1- 05) కుంటలు మాత్రమే మిగతా మూడు కుంటల భూమిని వదిలి కంచవేసుకోమని వాపోయింది, అయినా వినకుండా వనజాత సుధాకర్ రెడ్డి లతోపాటు బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు వృద్ధురాలు అయినా పుతిలిబాయి పై మాటల యుద్ధానికి దిగారు, అది గమనించిన పుతిలిబాయి కోడలు కట్ట అనూష మా అత్త పైన ఇలా దౌర్జన్యంగా తిరగబడడం దేనికి ఆమెకు సంబంధించిన భూమిని ఆమెకే వదిలేయండి మీరు కొన్న ఎకరం ఐదుకుంటల భూమికి మీరు కంచ వేసుకోండి అని ఆమె కూడా మర్యాదపూర్వకంగా చెప్పిన వినకుండా నువ్వు ఎవరితీవే లంజదానా నువ్వేమైనా ఇక్కడ తిరిగి సంపాదించావా నువ్వు ఎందుకు అడుగుతున్నావ్ అంటూ వనజాత ఆమె భర్త సుధాకర్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అసభ్యకరంగా బూతులు తిట్టారు దాంతో మనస్థాపం చెందిన అనూష పురుగుల మందు(విషం) తాగింది అక్కడే ఉన్న పలువురు ఆమెను గమనించి 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం అనూష ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.



# విరమణ పొందిన ఉపాధ్యాయుల బెనిఫిట్లపై వర్షాకాల

### - అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తి న్యాయం జరిగేలా చూస్తా

### -ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు

తెలంగాణ పత్రిక-బోథ్ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 29 :-అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తే గొప్పది యావత్ సమాజాన్ని మంచి చేసేదే ఉపాధ్యాయలు మాకు సూచనలు చేయండి కలిసి కట్టుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన నాంపల్లి బ్రహ్మానంద్ ఉపాధ్యాయులుగా ఆదివారం రోజు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా బోథ్ లో గల సాయి ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఉద్యోగ విరమణ మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద్ ఎమ్మెల్యే కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు నాంపల్లి బ్రహ్మానంద్ కి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు




తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బ్రహ్మానంద్ మంచి ఉపాధ్యాయులుగా పెరు సంపాదించి ఎందరో విద్యార్థులకు తీర్చి దిద్దారని విరమణ పొందిన కూడా విద్యార్థులకు మంచి సూచనలు అందజేస్తూ ఉండాలని కుటుంబ సభ్యులతో ఆనందంగా సమయాలు గడపాలని అన్నారు. వీరి వెంట ఆయా మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమకొండలో గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



కామారెడ్డి ,జూన్ 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బాలుర 1984-85 పదవతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేడు ఘనంగా నిర్వహించారు అప్పటి ఉపాధ్యాయులను పిలుచుకొని కొత్తబట్టలు శాలువాలు పూలమాలతో సత్కరించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రిటైర్డ్ డిఇఓ జలపాతి రావు రిటైర్డ్ డైట్ లెక్చరర్ మహేష్ బాబు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు ఉపాధ్యాయులు రాజలింగం నారాయణ లను పూర్వ విద్యార్థులు సన్మానించారు ఈ కార్యక్రమానికి పన్యాల బాపురెడ్డి అధ్యక్షత వహించగా వ్యాఖ్యాత గా శేట్పల్లి శ్రీనివాసులు శర్మ నిర్వహించారు పూర్వ విద్యార్థులు మద్దూరి బాపిరెడ్డి, శ్రీనివాస రావు, రామిరెడ్డి, రాజేందర్ ,సత్తూరి నర్సింలు , సత్యనారాయణ రావు, మోహన్ రెడ్డి, వంచ శ్రీనివాస్ రెడ్డి భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ధూప దీప నైవేద్య అర్చకుల వేతనాలను తక్షణమే విడుదల చేయాలి

### - ప్రభుత్వాన్ని కోరిన లోకేశ్వరం మండల అర్చకులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 29 (తెలంగాణ పత్రిక): గత ప్రభుత్వం పురాతన ఆలయాల పునరుజ్జీవానికి దూప దీప నైవేద్య పథకాన్ని (డీడీఎన్ఎస్) తీసుకొచ్చింది. ఈమేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితో పాటు ఎంపిక చేయబడిన డీడీఎన్ఎస్ అర్చకులకు రూ.10 వేలు వేతనం కూడా అందివ్వటం జరుగుతుంది. కానీ గత నాలుగు నెలలుగా లోకేశ్వరం మండలంలోని డిడిఎన్ అర్చకులకు వేతనాలు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంతో ఆదివారం నిర్మల్ జిల్లా డిడిఎన్ అర్చకుల సంఘ ప్రచార కార్యదర్శి నరసింహస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద మండల వ్యాప్తంగా ఉన్న అర్చకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల దేవాలయాల్లో సేవలు అందిస్తున్న ధూప దీప నైవేద్య అర్చకులకు గత మూడు నాలుగు నెలల నుండి వేతనాలు రావడం లేదని దీంతో తమ కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ప్రభుత్వం అర్చకుల వేతనాలు విడుదల చేయడంలో జాప్యం చేస్తుండడంతో తమ పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేకపోతున్నామని, నిత్యవసర సరుకులు కొనలేకపోతున్నామని వాపోయారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డీడీఎన్ అర్చకుల వేతనాలని తక్షణమే విడుదల చేసి తమ కుటుంబాలని ఆదుకోవాలని అదేవిధంగా సకాలంలో వేతనాలను విడుదల చేయడంతో పాటు అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన డీడీఎన్



అర్చక ఐడెంటి కార్డులను ఎంపిక చేసిన అర్చకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ధూప దీప నైవేద్య అర్చకులు రామానుజ స్వామి, అన్మోల్, కైలాసప్ప, ధర్మన్న, అజయ్, ప్రశాంత్ నందకేశ్వర్, సాయి, మారుతి అప్ప పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్ జూన్ 29 (తెలంగాణ పత్రిక):- మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ తల్లి పాలకుర్తి సులోచన ఇటీవల మరణించడం జరిగింది. ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీ శైలం గౌడ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు అత్వెల్లి లో ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని పాలకుర్తి సులోచన గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచిన పాలకుర్తి సులోచన మృతి రాఘవేందర్ గౌడ్ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగా సీతారాములుకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి



**- మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 29 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు ను ఘనంగా సన్మానించిన యాదవ సంఘ నాయకులు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగా సీతారాములు,ను సుజాతనగర్ లోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షులు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాగా సీతారాములును శాలువాతో సత్కరించి సన్మానం చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం నాగా సీతారాములు చేసిన కృషిని పరిగణలోకి తీసుకుని రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇస్తే యాదవ సామాజిక వర్గానికి సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహరావు, మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోషయ్య, ఖమ్మం యాదవ సంఘ పెద్దలు కోడి లింగయ్య, జడ మల్లేష్, చిత్తారు ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవానికి హాజరైన చెన్నమనేని వికాస్ రావు...



కోనరావుపేట జూన్ 29 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో మైలారం వెంకటేష్ -సాయి సుధా దంపతుల కూతురు నామకరణ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం గ్రామంలో ప్రజలతో మమేకమై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించి, ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ,పార్టీ సీనియర్ నాయకులు బైరగోని సురేష్ గౌడ్,జావాజీ తిరుపతి, దాసరి దేవరాజు, గుర్రం బాలయ్య, బొల్లారం తిరుపతి, ఆకుల నాగరాజు, వీరబోయిన తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును ఏర్పాటు చేశాం








**- అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి చేస్తా%శీ**

**- కార్యాలయ ప్రారంభోత్సవ సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా**

**- పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్**

**- హాజరైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 29: తెలంగాణ ప్రాంత పసుపు రైతులకు చేసిన వాగ్దానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతు బిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు. నిజామాబాద్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి అనసూయ సీతక్క, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మన్ భవాని, ఇతర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సంరంభంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వెలిబుచ్చారు. ఆహార పదార్థాలలోనే కాకుండా, శుభ కార్యాలలో, ఔషధ తయారీలలో విరివిగా వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోందని, అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్ లో పసుపు బోర్డును నెలకొల్పారని అన్నారు. నిజానికి 2023 లోనే బోర్డు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం పసుపు బోర్డు ప్రకటన చేసిందని, ఇప్పుడు బోర్డు కార్యాలయాన్ని కూడా ప్రారంభించిందని అమిత్ షా వెల్లడించారు. పసుపు సాగు ద్వారా యావత్ దేశంలోని ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతూ, దేశ సమృద్ధికి పాటుపడుతున్న పసుపు రైతులకు అండగా నిలవాలని సంకల్పంతోనే కేంద్రం బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోనే అత్యధికంగా నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాలలో పసుపు పంట సాగు చేస్తున్నారని అమిత్ షా గుర్తు చేశారు. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ పసుపు రైతులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదని అన్నారు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే క్వింటాలుకు అదనంగా కనీసం రూ. 7000 వరకు ఎక్కువ ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మార్కెటింగ్, ఎగుమతులు, బ్రాండింగ్ వంటి వాటిని మెరుగుపరచడం జరుగుతుందని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. 2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక మిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా వెల్లడించారు. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు భారత్ ఆర్గానిక్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత పసుపు రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థల శాఖలను నిజామాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పసుపు రైతుల కల నెరవేర్చిన కేంద్రానికి ధన్యవాదాలు : మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ట మరింతగా ఇనుమడిస్తుందని, పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ బోర్డు ఏర్పాటు పసుపు పంట ఎగుమతులు, ఆధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్ వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో బోర్డు ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలను కేంద్రం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని వెల్లడించారు. అంతకుముందు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ, నిజామాబాద్ లో నెలకొల్పిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి పసుపు రైతుల పక్షాన ధన్యవాదాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం..

**- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్.**



కోరుట్ల, తెలంగాణ పత్రిక జూన్ 29.రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఓఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో..కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్, నాయకులు హాఫీజ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల భూమయ్య,ఖురేషీ, రహీం, అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల, సురేష్, కరీం, పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మౌలాన సులేమాన్ ఖాస్మి తో పాటు 250మంది చేరారు. పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి ఆర్థిక చేయూత...

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.**

( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 29)ఆర్థిక భాధలతో డాక్టర్ చదువు మానేసే పరిస్థితిలో ఉన్న శ్రీదివ్య.దంత వైద్య నిపుణురాలు చదువుకు పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని మాట ఇచ్చినఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. మంత్రి పొంగులేటి కార్యాలయం ఇంచార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా 40,000 నగదు అందజేత. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మీ డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘాట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైద్య విభాగంలో సీట్ వచ్చింది.దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని ఎలాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్నా ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్ట పడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ... ప్రతీ సంవత్సరం అయ్యే 80,000 వేల రూపాయలను తాను కాలేజీ కి కడతాను అని మాట ఇచ్చారు. చదువు తరువాత ఉండే ఇంటర్నషిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఈ రోజు శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా 40,000 వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు.అర్ధంతరంగా చదువు మానేసే వైద్య



విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు అభినందించారు.ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్నా సురేష్ నాయక్ కు పలువురు అభినందనలు తెలుపుతూన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పి ర్ టీ యూ తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని.అనిల్ కుమార్,జావేద్,చేతన ఫౌండేషన్ ముత్తినేని. సురేష్, సంగయ్య, శేషి రెడ్డి, నాగయ్య, అబ్దుల్, కృష్ణ, వెంకటేష్,వెంకటరమణనవీన్ మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## జంగయ్య మృతి బాధాకరం



**-ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం జూన్ 29 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కప్పాడు గ్రామం నిరంజన్ రెడ్డి ఆత్మీయుడు రాజశేఖర్ తండ్రి జంగిలి జంగయ్య (మేస్త్రి) బుధవారం రోజున మరణించారు.అందుబాటులో లేనందున ఆదివారం రోజు విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి కప్పాడు గ్రామానికి విచ్చేసి రాజశేఖర్ ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ప్రకాష్ నాయక్



కామారెడ్డి ,జూన్ 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి విద్యార్థి సంఘం అధ్యక్షులుగా మాలవత్ ప్రకాష్ నాయక్ ను లంబడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నూనావత్ గణేష్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్ గారి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా మాలావత్ ప్రకాష్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, అట్టి విషయం పైన విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని ఉద్దేశంతోటే ప్రకాష్ నాయక్ ను కామారెడ్డి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం కామారెడ్డి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా నియమితులైన మాలవత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు కామారెడ్డి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నూనావత్ గణేష్ నాయక్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు .ఏదైతే నాకు నమ్మకంతో నన్ను నియమించారో దానిని తూచా తప్పకుండా పాటిస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు గణేష్ నాయక్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

## పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రీడల పై దృష్టి సారించాలి

**- జిల్లా ప్రవేటు పాఠశాలల అధ్యక్షులు శ్రీధర్ రావు**

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) జూన్ 29విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడల పై దృష్టి సారించాలని జిల్లా ప్రవేటు పాఠశాలల అధ్యక్షులు శ్రీధర్ రావు అన్నారు.ఈ సందర్భంగా జెండా ఊపి జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించినారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండి వారికి నచ్చిన క్రీడలపై దృష్టి సారిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రస్తుత ఆధునిక సమాజంలో విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీకి అలవాటు పడి శారీరక ఆరోగ్యం పట్ల ఆసక్తి చూపకుండా సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారని నిత్యం వ్యాయామం చేయడం వల్ల చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి అలవాట్లు దరి చేరుతాయని అన్నారు. క్రీడలతో విద్యార్థులకు భవిష్యత్తులో పట్టుదల ఆత్మవిశ్వాసం ఏర్పడుతుందని తల్లిదండ్రులు ఇప్పటికైనా తమ చిన్నారులను క్రీడల పై దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిభ కనబరిచిన క్రీడల తో ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చు అని అన్నారు.ఈరోజు 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వివిధ క్రీడాంశాల పోటీలు ,బాల బాలికలకు 60 మీటర్ల రన్నింగ్600 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్ ,బ్రాడ్ జంప్ పోటీలు నిర్వహించడం జరిగింది.వీరిలో చక్కటి ప్రతిభ కనబరిచిన 20 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు వచ్చేనెల ఆరవ తేదీన హనుమకొండ లో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని ముత్తయ్య రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం సభ్యులు ఇ అంజయ్య బి కొమురయ్య సిహెచ్ శంకర్ ఎం ప్రశాంత్ వివిధ పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు విడతల్లో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

- ప్రారంభమైన స్లాట్ బుకింగ్
- "జులై 1 నుంచి ధ్రువపత్రాల పరిశీలనలి
- జులై 6 నుంచి వెబ్ ఆప్షన్లు
- షెడ్యూల్ ఖరారు
- తొలిసారి మాక్ సీట్ల కేటాయింపు
- వెబ్ ఆప్షన్లు మార్చుకునే అవకాశం

ంగునూరు, జూన్, 29 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ సీట్ల భర్తీకి ఎప్ సెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ మూడు విడతల్లో జరగనుంది. ఆగస్టు 18 నుంచి కళాశాలల్లో బ్రాంచీలు మార్చుకునే స్లైడింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఎప్ సెట్ ప్రవేశాల కమిటీ చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కన్వీనర్, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫీజులకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాయాలని, అక్కడి నుంచి వచ్చే సమాచారం ఆధారంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, జేఎన్టీయూహెచ్ రెక్టార్ ఆచార్య విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య కె. వెంకటేశ్వర్ రావు, ఎప్ సెట్ కన్వీనర్ ఆచార్య ..న్ కుమార్, ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చంద్రశేఖర్, ప్రవేశాల క్యాంపు అధికారి బి. శ్రీని వాస్ తదితరులు షెడ్యూల్ విడుదల చేశారు.

**తొలిసారి మాక్ సీట్ల కేటాయింపు....**

- ఉన్నత విద్యా మండలి తొలిసారిగా మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియను ఈసారి ప్రవేశపెట్టింది. అందులో సీట్లు పొందిన తర్వాత అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చు.
- తొలి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు మెరుగైన కళాశాల, మెరుగైన బ్రాంచి కోరుకునే పక్షంలో రెండో విడతలో మళ్లీ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి.
- రెండో విడత సీట్ల కేటాయింపు తర్వాత విద్యార్థులు తప్పనిసరిగా ఆయా కళాశాలల్లో స్వయంగా రిపోర్ట్ చేయాలి... ఆ సమయంలో ఒరిజినల్ టీసీ సమర్పించాలి. మిగిలిన విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్ ప్రతులు సమర్పిస్తే సరిపోతుంది.
- రెండో విడత కౌన్సెలింగ్ వరకు సీట్లను రద్దు చేసుకోవచ్చు. చెల్లించిన ఫీజు మొత్తం వెనక్కి ఇస్తారు. చివరి విడతలో అలాంటి అవకాశం ఉండదు. ఫీజు తిరిగి ఇవ్వరు.
- గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ ప్రవేశాలు జరుపుకొనే వెసులుబాటు ఉంటుంది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 23వ తేదీన వెబ్సైట్లో ఉంచుతారు.

రుసుములపై సందిగ్ధత... ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైనప్పటికీ ఫీజులపై సందిగ్ధత నెలకొంది. విద్యాశాఖ ఈ విషయమై స్పష్టత ఇవ్వలేదు. వెబ్ ఆప్షన్లు మొదలయ్యే నాటికి ఫీజులు, సీట్ల వివరాలను వెబ్సైట్లో ఉంచుతామని ఎప్ సెట్ నోటిఫికేషన్లో ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన పేర్కొన్నారు. పాత ఫీజులతోనే కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు ప్రభుత్వం నుంచి మౌఖిక ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలోనే గత శు క్రవారం సమావేశమైన ఎప్ సెట్ ప్రవేశాల కమిటీ ఫీజులపై ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలను పాటించాలని నిర్ణయించింది. నిబంధనల ప్రకారం ఓ విద్యార్థి తొలి ఏడాది ఎంత మొత్తం ఫీజు చెల్లిస్తారో, నాలుగో ఏడాది వరకు అదే ఉంటుంది. ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్లు జులై 6వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. అంటే 5 వ తేదీ నాటికి ఫీజులు, సీట్ల సంఖ్యను ప్రకటించడం తప్పనిసరి. 'పాత ఫీజులే అని ప్రకటించే పక్షంలో 'మూడేళ్లకు ఒకసారి ఫీజులను సవరించాలనే' ప్రాతి పదికన కళాశాలలు న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉంటుంది. అందుకే 'ప్రస్తుతానికి పాత ఫీజులతో కౌన్సెలింగ్ జరుపుతామని, తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు సవరిస్తామనే షరతు విధించే యోచనలో సాంకేతిక విద్యాశాఖ ఉన్నట్టు సమాచారం. ఫీజుల హేతుబద్ధీకరణకు కమిటీని నియమిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన క్రమంలో..... ఆ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత కొత్తవి నిర్ణయిస్తుందని తెలుస్తోంది. గత ఏడాది అత్యధిక ఫీజు రూ. 1.65 లక్షలుగా ఉంది. ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 36 హెల్ప్ లైన్ కేంద్రాల ఏర్పాటు చేశారు. సిద్దిపేట జిల్లాలోని రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియ స్లాట్ బుకింగ్ విధానంలో జరుగుతుందని, టీజీఈ ఏపీసీఈటీ- 2025 పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలనకై జులై 7వ తేదీ వరకు వారి వారి వివరాలను ఆన్ లైన్లో పొందు పరిచి తమకు అనుకూలమైన టీజీ ఎప్ సెట్ హెల్ప్ లైన్ సెంటర్ ను స్లాట్ బుకింగ్ లో ఎంపిక చేసుకోవాలని సూచించారు.

- స్లాట్ బుకింగ్ కొరకు ఎస్,ఎస్టీ విద్యార్థులు రూ. 600, ఇతర విద్యార్థులు రూ. 1200 చెల్లించాల్సి ఉంటుంది.
- ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకొన్న విద్యార్థిని విద్యార్థులు తమకు కేటాయించిన సమయం లో కౌన్సిలింగ్ కు హాజరు కావాలి. కౌన్సిలింగ్ వెళ్లేవారు ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు రెండు జతల జిరాక్స్ ప్రతులను వెంట తీసుకెళ్లాలి.

**తీసుకెళ్లాల్సిన ధ్రువ పత్రాలు....**

- టీజీ ఎప్ సెట్- 2025 ర్యాంక్ కార్డ్
- టీజీ ఎప్ సెట్- 2025 హాల్ టికెట్
- ఆధార్ కార్డు
- ఎస్ ఎస్ సి మెమో
- ఇంటర్మీడియట్ మెమో
- 6 నుండి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు
- ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్
- ఆదాయ ధ్రువీకరణ పత్రం.
- కుల ధ్రువీకరణ పత్రం.
- ఈ డబ్ల్యూ ఎస్ ధ్రువీకరణ పత్రం.

జులై 1వ తేది నుండి 8 వ తేదీ వరకు స్లాట్ బుకింగ్ లో ఎంచుకొన్న ఎప్ సెట్ హెల్ప్ లైన్ సెంటర్లో హాజరు కావాలని తెలిపారు...

**తొలి విడత కౌన్సెలింగ్ ఇలా....**

ఆన్లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్: జులై 7 వరకు
ధ్రువపత్రాల పరిశీలన: జులై 1-8 వరకు
వెబ్ ఆప్షన్ల ప్రక్రియ : జులై 6-10 వరకు
మాక్ సీట్ల కేటాయింపు: జులై 13 వ తేదీన
వెబ్ ఆప్షన్లు మార్చుకుని అవకాశం: జులై 14 -15 వరకు
సీట్ల కేటాయింపు: జులై 18 వ తేదీ లోపు
సెల్ఫ్ రిపోర్టింగ్, ఫీజు చెల్లింపు: జులై 18 - 22 వ తేదీ వరకు

**రెండో విడత కౌన్సెలింగ్ ఇలా..**

రిజిస్ట్రేషన్: జులై 25 వ తేదీన
ధ్రువపత్రాల పరిశీలన: జులై 26 వ తేదీన
వెబ్ ఆప్షన్లు: జులై 26-27 వ తేదీ వరకు
సీట్ల కేటాయింపు : జులై 30వ తేదీలోపు
సెల్ఫ్ రిపోర్టింగ్,ఫీజు చెల్లింపు: జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు

**చివరి విడత కౌన్సెలింగ్ ఇలా..**

రిజిస్ట్రేషన్: ఆగస్టు 5వ తేదీన
ధ్రువపత్రాల పరిశీలన: ఆగస్టు 6 వ తేదీన
వెబ్ ఆప్షన్లు: ఆగస్టు 6-7 వ తేదీ వరకు
సీట్ల కేటాయింపు: ఆగస్టు 10వ తేదీ లోపు
సెల్ఫ్ రిపోర్టింగ్, ఫీజు చెల్లింపు: ఆగస్టు 10-12 వ తేదీ వరకు
కళాశాలలో రిపోర్టింగ్: ఆగస్టు 11- 13 తేదీల మధ్యన చేయాల్సి ఉంటుంది.

# మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా


- న్యూస్ ఛానల్ ఆఫీసులపై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే
- ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియాకు మీరు ఇచ్చే విలువ ఇదేనా?
- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి మీడియానే కదా
- విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 29( తెలంగాణ పత్రిక):ప్రజలకు-ప్రభుత్వాలకు-ప్రతిపక్షాలకు మధ్య వారధిగా ఉంటూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మీడియా కార్యాలయాలపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. మహా న్యూస్ కార్యాలయ పై జరిగిన దాడి సందర్భంగా ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టనష్టాలకోర్చి, వ్యయ ప్రయాసల కోర్చి, నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ, ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలు బయట పెడుతూ, తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పనిచేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. మీడియాపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అంటూ, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే, ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని వదల వద్దని, వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. మీడియాపై గౌరవం ఉన్నవారు, ప్రజాస్వామ్యవాదులు, ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి, పోలీస్ అధికారులు కూడా తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

# నిరుపయోగంగా డంపింగ్ యార్డులు....

- గ్రామాల్లో రోడ్లపైనే చెత్తాచెదారం
- కానరాని సేంద్రియఎరువులు,వానపాముల ఉత్పత్తి
- ప్రజాధనం వృథా పట్టించుకోని అధికారులు



నార్సింగి జూన్ 29 తెలంగాణ పత్రిక ప్రభుత్వ పథకం ఏదైనా రూపకల్పన జరగాలంటే ఆ పథకం పై ప్రభుత్వ శాఖల్లోని ఎందరో మేధావుల మేధో మథనం అనంతరం సాధ్యాసాధ్యాలు, కలిగే లాభ నష్టాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి అమలు పరుస్తుంది. ఇక ఆ పథకం అమలు పరచడం తో పాటు ప్రజా క్షేత్రం లోకి తీసుకువెళ్లడం, పథకాల అమలు తో లబ్ధి పొందడం పూర్తిగా సంభందిత శాఖల పై స్థాయి అధికారుల నుంచి అట్టడుగు స్థాయి వారి పై ఉంటుంది.అలాంటి పథకం గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు అరిచి అటు ప్రజలకు ఇటు రైతులకు లబ్ధి చేకూర్చింది.అప్పటి ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఇంటింటి నుంచి చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్ లను అందించి ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు తో పాటు సెగ్రిగేషన్ షెడ్లను ఏర్పాటు చేసింది.రోజూ లేదా రోజు విడిచి రోజు ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సెగ్రిగేషన్ షెడ్డు కు తీసుకువెళ్లి తడి పొడి చెత్తను వేరు చేయడంతో పాటు కంపోస్టు ఎరువు తయారీకి రూపకల్పన చేసి అమలు పరుస్తూ మంచి ఫలితాలను రాబట్టింది.ఈ ప్రక్రియలో తడి చెత్తను షెడ్డులో డీ కంపోస్టు చేయడం తో చెత్త రెండు రోజుల్లో పూర్తిగా కుళ్లి పోతుంది.దీనిని సెగ్రిగేషన్ షెడ్డులో ఉన్న బెడ్ పై వేయడంతో అప్పటికే బెడ్ లో ఉన్న వాన పాములు చెత్తను సేంద్రీయ ఎరువులు గా మారుస్తాయి.సేంద్రీయ ఎరువుల తయారీకి ఉపయోగపడే వాన పాములకు పోషకాలను కూడా అందిస్తారు.వానపాములు తడి చెత్తను పూర్తిగా సేంద్రీయ ఎరువుగా మారుస్తాయి. ఇలా వారంలో దాదాపు ఒకటి నుంచి 2 క్వింటాళ్ల సేంద్రీయ ఎరువు తయారవుతుంది. తయారు చేసిన సేంద్రీయ ఎరువులను 20,50 కిలోల బస్తాలలో విక్రయిస్తారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని అమలు చేస్తూ వచ్చింది.ఇటీవల పంచాయితీ కార్యదర్శులు నిధుల లేమి చేసిన ఖర్చులకు ప్రభుత్వం నుంచి బిల్లులు రాక విసిగి వేసారి ఆర్థిక పరమైన విధుల నిర్వహణ తమ వల్ల కాదంటూ గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల తాళం చెవులు ఎంపీడీఓ లకు అందజేశారు. అప్పటి నుంచి మండల పరిధిలోని గ్రామాలలో చెత్త సేకరణ దాదాపు నిలిచిపోయింది.గ్రామాల నుంచి చెత్త సేకరణ జరగక పోవడం వల్ల ఆయా గ్రామాలలో చెత్త పేరుకు పోవడం తో పాటు సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారాయి.చెత్త సేకరణ జరగక పోవడంతో ఉన్నత లక్ష్యం తో మొదలు పెట్టిన ఇంటింటి చెత్త సేకరణ సేంద్రీయ ఎరువులు తయారి నిలిచి పోయినట్లు అయ్యింది.అసలే వర్షాకాలం రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువ ఇక దానికి తోడు కొన్ని కొన్ని ప్రదేశాలలో చెత్త పేరుకుపోవడం తో రోగాలు మరింతగా ప్రబలి పరిస్థితి మరింత ఘోరంగా మారే అవకాశం ఉంది.సంభందిత అధికారులు ఇకనైనా స్పందించి చెత్త సేకరణ తో పాటు సెగ్రిగేషన్ షెడ్లను ఉపయోగంలోకి తీసుకు రావాలని తద్వారా ప్రజల ఆరోగ్యాలతో పాటు రైతులకు లాభాలు చేకూర్చే సేంద్రియ ఎరువుల తయారీ పునరావృతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ తల్లిఐకాన్ అవార్డు రవీంద్ర భారతిలో అందుకున్న చీకూర్ లీలావతి

మఠంపల్లి, జూన్ 29(తెలంగాణ పత్రికతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు వి. హనుమంతరావు పాల్గొన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో స్టూడెంట్ గా చీకురి లీలావతి విన్నపం ఒక పోరాడే వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కీ తెలంగాణ తల్లిఐకాన్ అవార్డు2025 శ్రీ దైవిజ్ఞ శర్మ సరస్వతి ఉపాసకులు చేతుల మీదుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో సన్మానం. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ ఏవీ కాలేజీలో ప్రముఖులు రహస్య మీటింగ్లో ఆంధ్రా లెక్చరర్ ఎదిరించి ఆ మీటింగ్ లో పాల్గొంనా కొంతమంది స్టూడెంట్స్ చిన్నదాన్ని నీకెందుకు దెబ్బలు తగ్గుతాయి జైల్లో వేస్తారు అనేసి చాలా భయపెట్టిన నా అడుగులు ముందుకే సాగాయా తర్వాత మిలియన్ మార్చ్ లో పోలీస్లను ఆంధ్ర స్టూడెంట్స్ ఎదిరిస్తూ



పిడికిలి బిగించి ఈ సందర్భంగా తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నిర్వాహకులు అధ్యక్షు లు బోయ గోపి, సీఈవో పరమేశ్వరిఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 29 (తెలంగాణ పత్రిక) యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కాల్వపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెల్లంల సంజీవరెడ్డి సొంత నిధుల తో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..మంచినీటి సమస్య రాకుండా ఉండడానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహా న్యూస్ ఆఫీస్ పై దాడిని ఖండించిన ఎన్ యు జె ఐ ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరావృతం కాకుండా చూడాల**

కామారెడ్డి ,జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఉన్న మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి కార్లను ధ్వంసం చేయడం, కెమెరాలను పగలగొట్టడం చర్యలను తీవ్రంగా ఖండించిన జాతీయ జర్నలిస్ట్ యూనియన్ (ఐ) ఉపాధ్యక్షుడు ఉక్కల్ కార్ రాజేంద్రనాథ్ . ఈ సందర్భంగా రాజేంద్రనాథ్ మాట్లాడుతూ దాడి చేయడం సహేతుకం కాదని తీవ్రంగా ఖండించిన రాజేంద్రనాథ్. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తేవాలని రాజేంద్రనాథ్ ప్రభుత్వాలను కోరారు



# " ప్రారంభోత్సవ గద్దె నిర్మించుకుంటే ఆందోళన చేస్తాం:బిఆర్ఎస్

ఎల్లారెడ్డి, జూన్29(తెలంగాణ పత్రిక):ప్రారంభోత్సవం గద్దె నిర్మించకుంటే ఆందోళన చేస్తాం సదాశివనగర్ మండల కేంద్రంలోని నంది విగ్రహం వద్ద కూల్చి వేసిన సిసి రోడ్ ప్రారంభోత్సవం గద్దెను నిర్మాణం వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.ఆదివారం మండల గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ గద్దెను నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల కేంద్రంలో 2022 సంవత్సరంలో మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే ప్రారంభోత్సవం గద్దెను కూల్చివేశారని అన్నారు.అధికారులు స్పందించి వెంటనే నూతన గద్దె నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.లేదంటే వారం రోజులలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బద్ధం శ్రీనివాస్ రెడ్డి,మాజీ



కోఆప్షన్ సభ్యులు అల్తాఫ్,సీనియర్ నాయకులు గాదారి అశోక్ రెడ్డి,రాజేశ్వరరావు,పోలీస్ బాల్ రెడ్డి,డాకయ్య ,కొమ్ము సాయిలు కొర్రి స్వామి,వంగటి సంతోష్,పొన్నం రాజయ్య,గణేష్,సాయన్న,వంగిటి రమేష్ రెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే చిల్డ్రన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డి, జూన్29(తెలంగాణ పత్రిక): కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ఆర్కే చిల్డ్రన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంబిబిఎస్ ఎం.డి రమేష్ చిన్నారులకు వైద్య చికిత్సలు నిర్వహించి చిన్నారులకు అవసరమయిన మందులను పంపిణి చేశారు.గ్రామంలో 200 మంది చిన్నారులకు చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉమాకాంత్ గౌడ్,మోసార్ల శ్రీకాంత్ రెడ్డి,ఆకుల భూపతి బాలమల్లు,పయ్యావుల అరుణ్,ఆర్ఎంపీలు రమేష్, ఆంజనేయులు,రాజు,ఆసుపత్రి సిబ్బంది రాజశేఖర్,సతీష్ కుమార్,శ్రీకాంత్,రాజేష్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా

మందమర్రి టౌన్ జూన్ 29 (తెలంగాణ పత్రిక) మందమర్రి ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా రావడం జరిగింది సిపిఐ జిల్లా కార్యదర్శి గా రెండోసారి ఎన్నికైన సందర్భంగా పట్టణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కారము చేయాలని మందమర్రి మన్సిపల్ కు తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలన వ్యవస్థను మెరుగుపరచాలని. మందమర్రి రైల్వేస్టేషన్లో పాత పద్ధతిలో అన్ని ట్రైన్లను ఆపల ని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాథుని సుదర్శనం. జిల్లా కౌన్సిల్ సభ్యులు శైలేంద్ర సత్యనారాయణ. పట్టణ కార్యదర్శి కామర దుర్గా రాజు, బందారి రాజేశం, ఆంటోనీ దినేష్, జెట్టి మల్లయ్య, ఎండీ, రసూల్, .జనార్దన్, పెద్దపల్లి బాన య్య, ఎలిగేటి వజ్ర , పిట్టల మంజుల,తదితరులు పాల్గొన్నారు

# మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం: కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ సభ్యులు గుడ్ల రమేష్


మందమర్రి టౌన్ జూన్ 29 (తెలంగాణ పత్రిక )మహా న్యూస్ కార్యాలయం పై బి ఆర్ ఎస్ పార్టీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ సభ్యులు, గుడ్ల రమేష్ మాట్లాడుతు తెల్లారితే కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోస్తున్న కేటీఆర్, హరీష్ రావులకు ఈ ఘటన పై మాట్లాడడానికి మాటలు రావడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ తో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీని ప్రజలు బొంద పెట్టిన గాని మీకు గుణపాఠం రావడం లేదని బిఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి పేర్కొన్నారు. పత్రిక స్వేచ్ఛను మొదటి నుంచే బి ఆర్ ఎస్ పార్టీ హరిస్తుందని, ఇది ప్రజాస్వామ్యంలో పద్ధతి కాదని, పత్రిక ప్రజలకు ప్రభుత్వంతో పాటు పార్టీలకు వారధిగా పనిచేస్తుందని గమనించి ఇకనైనా ప్రజాస్వామ్య బద్దంగా మెదులుకోవాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఇలాంటి ఘటనలో పునరావతమవుతే చట్టపరంగా మీపై చర్యలు తప్పవని




హెచ్చరించారు. ఫోన్ టాంపరింగ్కు పాల్పడి ఎందరో చావులకు కారకులై, ఎన్నో కుటుంబాలను ఆగం చేసిన మిమ్ములను ఉరితీసిన తప్పేం లేదు అని పేర్కొన్నారు.

# జ్ఞాన సమాజ నిర్మాణం కోసం గాయత్రి స్కూలు కృషి అభినందనీయం







తెలంగాణ పత్రిక జూన్ 29 ఖమ్మం స్టాపర్/వైరా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ యాజమాన్యం కృషి అభినందనీయమని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అజ్మీరా నేత్రిక ని అభినందించారు వాటర్ స్పోర్ట్స్ స్కూల్ బోయినపల్లి లో రెండో విడత ఫలితాలలో సీటు సాధించిన మాలతి లోకేష్ అభినందించారు ఆదివారం ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం తిమ్మరావుపేట ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు గత పది సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థులు విజ్ఞాన సమాజం వైపు నడిపిస్తూ విద్యనే ఆయుధంగా చేసుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులను రాష్ట్ర జాతీయస్థాయి ప్రవేశ పోటీ పరీక్షల్లో అత్యంత శిక్షణ ఇస్తూ అసాధారణ ఫలితాలను సాధిస్తూ సుమారు 300 పైగా విద్యార్థులకు ఉచిత విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించి అందరూ మనలను పొందుతున్నది ఓం ఆదిత్య గాయత్రి స్కూలని ఆయన కొనియాడారు 10 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల గల విద్యార్థులు జ్ఞాన సమాజం వైపు నడిపిస్తూ విద్యనే ఆయుధంగా చేసుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి ప్రవేశపెట్టి పోటీలో నిలిచిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు

# మాచారెడ్డి బంజారా సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక...!

**- మాచారెడ్డి మండల ఉపాధ్యక్షుడిగా భూక్య పుల్ సింగ్ నాయక్.**

**- జాయింట్ సెక్రటరీగా భూక్య రవి నాయక్**

హుజురాబాద్ జూన్ 29 (తెలంగాణ పత్రిక)ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మాచారెడ్డి మండల కమిటీని ఎన్నుకున్నారు.మాచారెడ్డి మండల ఉపాధ్యక్షుడిగా భూక్య పుల్ సింగ్ నాయక్... జాయింట్ సెక్రటరీగా భూక్య రవి నాయక్ ఎన్నికయ్యారు. ఎన్నికైన బంజారా నాయకులను ఆదివారం తమ మిత్రబృందం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు మాట్లాడుతూ బంజారాల హక్కుల కోసం పోరాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వం సపోర్టుతో వీరికి కావలసిన



పథకాలను అందించడానికి ప్రయత్నం చేస్తామని బంజారాల కావలసిన వసతులను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నేతృత్వంలో బంజారాల అభివృద్ధికి తోడ్పడుదామని ఈ సందర్భంగా తెలిపారు.

# పెద్దపులి వేషధారణకు ముందస్తు సమాచారం తప్పనిసరి

**- ఎస్సై నరేష్**

మల్యాల, జూన్ 29 (తెలంగాణ పత్రిక): మండలంలో పెద్దపులి వేషం వేసే వారు తమ పూర్తి వివరాలను ముందుగా మల్యాల పోలీస్ స్టేషన్కి తెలుపాలని ఆదివారం ఎస్సై నరేష్ సూచించారు. అనుమతి లేకుండా పులివేషం వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు సమాచారం ఉంటే భద్రతా ఏర్పాట్లు సజావుగా సాగుతాయని, పండుగలు, ఊరేగింపులు శాంతియుతంగా జరుగుతాయని తెలిపారు. పోలీసుల సూచనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.




# రక్తదాన శిబిరం విజయవంతం....

**- బాలు ను ప్రత్యేకంగా అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

కామారెడ్డి ,జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బెలిదె రవికుమార్ మరియు సభ్యులందరినీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం



జరిగింది.మూడు వేల యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారుల కోసం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకులు పబ్బ చంద్రశేఖర్,కటకం శ్రీనివాస్,డాక్టర్ నీల శ్రీధర్,ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ నాయకులు తిరువీధి ప్రభాకర్,నాగమల్ల సురేందర్ గుండా శ్రీనివాస్,కూనిశెట్టి వెంకటేశ్వరరావు,కొమ్మూరి భాస్కర్,బూశెట్టి శ్రీనివాస్,ఉప్పల వేణుగోపాల్,కోలా సురేష్,గంగాధర్ లు పాల్గొన్నారు

## తాళ్లల్ల ఎల్లమ్మకు మొక్కు చెల్లించుకున్న ఎస్ఎం యూత్ సభ్యులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 29 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎస్ఎం యూత్ ఆధ్వర్యంలో తాళ్లల్ల ఎల్లమ్మ వద్దమొక్కు చెల్లించుకున్నారు అలాగే గ్రామ దేవతలైన వెంకటాద్రి చెరువు కట్ట మైసమ్మకు, దుబ్బాక పోచమ్మ మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ మావి రైతు కుటుంబాలు సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంట బాగుండాలని రైతులందరికీ సరైన దిగుబడి రావాలని అందరి కుటుంబాలు బాగుండాలని ప్రతి సంవత్సరం ఈ యొక్క కార్యక్రమం చేస్తామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా చేయడం జరిగిందని తెలిపారు అనంతరం వారి సహా సభ్యుడైన గంట రమేష్ నూతనంగా గంభీరావుపేట పాలకేంద్రం చైర్మన్ ఎన్నికైనందున తోటి యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు

# ఘనంగా ప్రారంభమైన ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం జూన్ 29(తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూరు సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో నిర్మితమైన ఐరిస్ ఫ్లోరేట్స్ వరల్డ్ స్కూల్ శనివారం చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ శిరీష్ తుర్లపాటి ఆధ్యర్యంలో సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ ప్రారంభోత్సవాన్ని శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కేవలం ర్యాంకులకే పరిమితం కాకుండా విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధిపరచుకోవడం అవసరం అని మంచి వ్యక్తిత్వం,క్రమశిక్షణ,సమాజంపై బలమైన అవగాహన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంధి అన్నారు.ఈ తరహా విశిష్ట విద్యాసంస్థలు మన ప్రాంతానికే కాదు,సమాజానికే మేలుకలిగించే విధంగా ఉండాలి అని అన్నారు.టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో బోధన అందించాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఏర్పాటు చేశారన్నారు.ఇక్కడి విద్యార్థులు భవిష్యత్‌లో ఐఏఎస్,ఐపీఎస్




ఇతర ప్రతిష్టాత్మక సర్వీసుల్లో ప్రవేశించి తమ ప్రతిభను చాటాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.అనంతరం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ మాట్లాడుతూ ఈ స్కూల్ విద్యా రంగంలో ఓ మోడల్‌గా నిలవాలి అని బలమైన పాఠ్య ప్రణాళిక,ఉత్తమ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులు దేశ సర్వీసుల్లోకి చేరే విధంగా తీర్చిదిద్దాలి అని చెప్పారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,ఇస్రో మాజీ మిషన్ డైరెక్టర్,సీనియర్ సైంటిస్ట్ డా.టీ.కే.సుందర మూర్తి,ప్రాకృత సంకృతిక



నవల రచయిత రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత డా.యేండమూరి వీరేంద్రనాథ్,రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ కే.శివ సేన రెడ్డి,స్కూల్ డైరెక్టర్ రాహుల్ అప్పని,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కరాచారి పలువురు ప్రజాప్రతినిధులు,పాఠశాల చైర్మన్ శిరీష్ తుర్లపాటి,కోఫౌండర్ రాధిక తుర్లపాటి,డైరెక్టర్ ఆపరేషన్ రాహుల్ పాని,బొంగులూరు బ్రాంచ్ ఇంచార్జ్ శ్రీనివాస పోలా,నవ్య పోలా హనిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ధనశ్రీ కామారెడ్డి వాసి



కామారెడ్డి, జూన్ 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించిన అథెటిక్స్ సెలక్షన్లు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సర్వ శిక్ష విద్య కేంద్ర స్కూల్ విద్యార్థిని డి. ధనశ్రీ నాలుగవ తరగతి అథ్లెటిక్స్ అండర్ 10 స్టాండింగ్ జంపింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయ్యాడు అదేవిధంగా మనీ శ్రావణ్ ఐదవ తరగతి విద్యార్థి జిల్లాస్థాయి మూడవ బహుమతి పొందడం జరిగింది. రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థిని ప్రిన్సిపల్ హరీష్ గౌడ్ అభినందించారు పి ఈ టి కే.శివకుమార్ విద్యార్థిని జులై 6 వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పాల్గొంటుందని పాఠశాల యజమాన్యం తెలిపారు

# 36ఏండ్లకు గురుశిష్యుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం



**- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...**
**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...**
**-సంతోషంలోనే కాదు ఆపదలోను అండగా నిలుద్దాం...**

చిగురుమామిడి,జూన్29(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ పాఠశాల 1988-1989వ 10వ తరగతికి చెందిన దాదాపు 110మంది పూర్వ విద్యార్థులు 36సంవత్సరాలకు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ



పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు వెంకటయ్య,నరహరి, లక్ష్మణాచార్యులు,శివప్రసాద్, సుధాకర్,కనకయ్య,పూర్వవిద్యార్థులు మహమ్మద్ రఫిక్ హుస్సేన్,బైరెడ్డి మల్లారెడ్డి,చింతపుల రాము, వేముల రాము,నాము ఐలయ్య, పున్నం కనకయ్య,ఉల్లి చంద్రమౌళి,ఎన్నం రాజిరెడ్డి,వాణి శ్రీ,విజయలక్ష్మి, భూలక్ష్మి,మల్లేశం,చింతపూల మల్లయ్య,వేముల మురళి మోహన్,సుశ్రీత్,కాంతల లక్ష్మి, చింతపుల అశోక్,గాదె శ్రీనివాస్ రెడ్డి,గట్టు మునీదర్,కనకం లక్ష్మణ్,మెరుగు సాంబయ్య గౌడ్, గాదె శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి అనే నేను వీడియో సాంగ్ లాంచ్ చేసిన మంత్రి ఉత్తమ్

మఠంపల్లి జూన్ 29 (తెలంగాణ పత్రిక)భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేము తయారు చేయించిన వీడియో సాంగ్ ఆదివారం మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ యొక్క సాంగ్ కి సహకరించిన మాజీ ఎంపీపీ మూడవత్ కొండా నాయక్,మాలోత్ సక్రు నాయక్ ,గుంటక కరుణాకర్ రెడ్డి ,జక్కుల గురవయ్య యాదవ్,మట్టపల్లి రవీందర్ ,చింతకాయల వెంకన్న లకు పేరుపేరునా హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



మల్యాల,29 జూన్ తెలంగాణ పత్రిక పేద ప్రజల అండగా నిలుస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందరి మన్నలను పొందుతున్నాడు.మండలంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. మల్యాలకు చెందిన గసిగంటి అజయ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి రూ" 10,000/- లు, భీనవేణి పెద్దన్న ఇటీవల మృతి చెందగా వారి



కుటుంబలను పరామర్శించి రూ" 10,000/- ల ఆర్థిక సాయం అందించారు. అలాగే నూకపల్లిలో కనకట్ల హిమశ్రీ,, రాంగినేని జడల నర్సయ్య, నూలుగొండ భూమన్నలు మృతి చెందగా వారి కుటంబ సభ్యులును పరమర్శించి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, శనిగరపు తిరుపతి, మిట్టి శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్, బండి రవి గౌడ్, కట్కూరి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## దోమకొండలోని భూలక్ష్మి మహాలక్ష్మి బోనాల సమర్పణ

కామారెడ్డి, జూన్ 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తులు ఆదివారం భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బోనాల ఉత్సవాల కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి తో ఒకటి మండల కేంద్రానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ నాయకుల దాడి- ప్రజా ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు




**- నిందితులను వెంటనే శిక్షించాలి -పత్రిక స్వేచ్ఛ నైతిక విలువలను కాపాడాలి**
**- మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 29:పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ. శనివారం మహా న్యూస్ కార్యాలయం పై బి.ఆర్.ఎస్ కార్యకర్తల దాడిని ఖండిస్తూ మిర్యాలగూడ పట్టణంలో మహా న్యూస్ రిపోర్టర్ మహేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.మీడియాపై జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలంటూ, పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేస్తూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున ప్రదర్శన




నిర్వహించారు. మహానగరంలో నడిబొడ్డున మహా న్యూస్ కార్యాలయం పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డీఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులుమాట్లాడుతూ.. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియాపై అనేకచోట్ల జరుగుతున్న దాడులను ఖండించాలన్నారు.మహా న్యూస్ కార్యాలయం పై రాళ్లు, ఇనప రాడ్లు, కర్రలు ధరించి మూకుమ్మడిగా దాడి చేయడం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు.ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అణచివేసే ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారుదాడులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడికి సన్మానం...

మల్లాపూర్ జూన్ 29 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం మండలా ధ్యక్షుడిగా నియమితులైన పాతదాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన ఎనగందుల రమేశ్ నియమితులయ్యారు. కాగా ఆయనను సన్మానించిన మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హన్మండ్లు,కొత్తూరి గంగారెడ్డి ఇప్పపెల్లి గణేష్, గాదె మనోహర్, కొమిరెడ్డి రాజా రెడ్డి,మొగలి రాజేందర్,కోడిసేర్ల గంగారాం,రవి, గాజుల రంజిత్ నూతిపెల్లి రాజేందర్ ఆడెపు వెంకట్ మామిడాల



శ్రీనివాస్ పాల్గొన్నారు మండల అధ్యకులు చిన్నారెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమములో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.